RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశం

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 171 విశాఖపట్నం సంపాదకులు: కె.ఎస్.రంగశాయి బుధవారం 19-08-2026 పేజీలు :8 వెల: రూ.1-00

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం

- బీసీల జీవితాల్లో మార్పు తెచ్చే అతిపెద్ద నిర్ణయం
- ఎన్నికల హామీ మాత్రమే కాదు....
తమ రాజకీయ సిద్ధాంతం
- ప్రతి బీసీ కుటుంబం గర్వంగా
చెప్పుకొనే రోజు ఇది
- టిడిపి వచ్చిన తరవాతనే ఎందరో బిసి నేతలుగా ఎదిగారు
- అసెంబ్లీ చర్చలో సీఎం చంద్రబాబు నాయుడు





**అమరావతి,ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :** బీసీలకు అండగా ఉంటామని తమ ప్రభుత్వం మరోసారి రుజువు చేసిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతానికి పెంపు అంశంపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. బీసీల జీవితాల్లో మార్పు తెచ్చే అతిపెద్ద నిర్ణయం ఇది అని చెప్పారు. ఇది ఎన్నికల హామీ మాత్రమే కాదని.. తమ రాజకీయ సిద్ధాంతమన్నారు. హామీ ఇవ్వడమే కాకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు చారిత్రక నిర్ణయమని.. ప్రతి బీసీ కుటుంబం గర్వంగా చెప్పుకొనే రోజు ఇది అని చెప్పారు. తెదేపా రాకముందు రాజకీయ అధికారం కొన్ని వర్గాలకే పరిమితమైంది. ఎన్టీఆర్ వచ్చాకే బీసీలకు ఆ అవకాశం దక్కింది. మా పార్టీలో ఎంతోమంది బీసీలు నేతలుగా ఎదిగారు. ఎర్రన్నాయుడు, యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, దేవేందర్‌గౌడ్ ఉన్నత స్థాయికి చేరుకున్నారు. 1995లో బీసీలకు ఉన్న 20 శాతం రిజర్వేషన్లను 34 శాతానికి పెంచామన్నారు. తెదేపా పాలనలో బీసీల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. కులవృత్తులు, చేతివృత్తులకు అండగా నిలిచాం. బీసీలకు ఆదరణ కింద 341 పరికరాలను 90 శాతం రాయితీతో ఇచ్చాం. బీసీల కోసం రూ.32 వేల కోట్లు ఖర్చు చేశాం. వడ్డెర్లకు 10 శాతం మైనింగ్ లీజులు ఇస్తున్నాం. నేతన్న సేవ కింద ప్రతి కుటుంబానికి రూ.25 వేలు అందజేస్తున్నాం. మత్స్యకారులకు ప్రతి దశలోనూ అండగా ఉంటున్నాం. 217 జీవో రద్దు చేసి మత్స్యకారులను ఆదుకున్నాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల జీతాలను రూ.25వేలకు పెంచాం. బీసీలు సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుంటే రూ.95వేల రాయితీ ఇస్తున్నాం. బీసీలకు విద్య, నైపుణ్యం, ఉపాధి, వ్యాపార, రాజకీయ ప్రాతినిధ్యం ఇస్తాం. మేం తెచ్చిన బీసీ రిజర్వేషన్లు ఎవరికీ వ్యతిరేకం కాదు. రాజ్యాంగ పరిమితులు పాటిస్తూనే సామాజిక న్యాయం చేస్తున్నాం. సమాజంలో ప్రతి వర్గానికీ అవకాశం కల్పించాలనేది మా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు. అందుకే బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు నాయుడు అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడం కేవలం ఎన్నికల హామీ కాదని, అది తమ రాజకీయ సిద్ధాంతంలో భాగమని చంద్రబాబు స్పష్టం చేశారు. హామీలు ఇవ్వడంతోనే ఆగిపోకుండా వాటిని అమలు చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్ల విషయంలో చేసిన అన్యాయన్ని సరిచేయడానికి ప్రత్యేక తరువాయి 2లో..

## భాజపా ఉపాధ్యక్షులుగా పురందేశ్వరి, రామ్‌మాధవ్





**ఢిల్లీ, ఆగస్టు 18 :** భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ 65 మందితో తన కొత్త జట్టును ప్రకటించారు. ఇందులో ఇందులో 13 మంది ఉపాధ్యక్షులు, 8 మంది ప్రధాన కార్యదర్శులు, 16 మంది కార్యదర్శులు ఉన్నారు. 51 మంది కొత్తవారు ఉన్నారు. రాష్ట్రాలవారీగా చూస్తే ఏపీకి చెందిన ముగ్గురికి అవకాశం లభించగా.. తెలంగాణకు చోటు దక్కలేదు. ఇదివరకు తెలంగాణ నుంచి ఉపాధ్యక్షురాలిగా ఎంపీ డీకే అరుణ ఉన్నారు. ప్రధాన కార్యదర్శి, కిసాన్ మోర్చా ఇన్‌ఛార్జిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యవహరించారు. తరువాయి 2లో..

## తెదేపాకు అండగా ఉన్నారనే బీసీలపై జగన్ కక్ష మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, ఆగస్టు 18 (నేటి మనదేశమ్) :** తెదేపా వచ్చిన తర్వాతే బీసీలకు సామాజిక న్యాయం జరిగిందని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. బీసీలను చట్టసభలకు పంపిన పార్టీ తెదేపా అని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై శాసనసభలో నిర్వహించిన చర్చలో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, కొల్లు రవీంద్ర, పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడారు.

బలహీనవర్గాలు ఎప్పుడూ తెదేపాకు అండగా ఉంటున్నాయని అచ్చెన్నాయుడు అన్నారు. “1987లో మొదటిసారి ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారు. 1995లో చంద్రబాబు వాటిని 34 శాతానికి తీసుకొచ్చారు. 2020 వరకు స్థానిక సంస్థల్లో ఏ ఎన్నికలు జరిగినా ఎలాంటి ఇబ్బందీ లేకుండా 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యాయి. 2019లో జగన్ సీఎం అయ్యాక రాష్ట్రానికి శని పట్టింది. బీసీలపై దమనకాండ జరిగింది. ఆ వర్గాల నేతలపై దాడుల చేసి హింసించారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా తెదేపాకు బీసీలు అండగా నిలిచారు. అందుకే జగన్ కక్ష గట్టారు. చట్టసవరణ చేయకుండా రిజర్వేషన్లు పెంచారు. బీసీలకు తరువాయి 2లో..

## ఎస్.ఐ.ఆర్.లో నోటీసుల జారీ, హియరింగ్‌పై ప్రత్యేక దృష్టి



- నిర్ణీత గడువులోగా 100 శాతం నోటీసుల జారీ పూర్తి చేయాలి
- ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం ఆగస్టు 18 (నేటి మనదేశమ్) :** ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసుల జారీ, హియరింగ్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో జారీ చేసిన నోటీసులపై సంబంధిత ఈఆర్వోలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని ఈఆర్వోలు, అదనపు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎలక్షన్ సెల్ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పురోగతిపై సమీక్షించారు. డ్రాఫ్ట్ ఎస్.ఐ.ఆర్. ప్రచురితమైన రోజు నుంచి ఇప్పటి వరకు జారీ చేసిన నోటీసులు, వాటి డెలివరీ, హియరింగ్, తదనంతరం వివరాల అప్‌డేట్‌పై నియోజకవర్గాల వారీగా సమీక్షించారు.

ఒక్కో ఈఆర్వో తమ నియోజకవర్గ పరిధిలో జారీ చేసిన నోటీసులకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు. భీమిలి నియోజకవర్గంలో నోటీసుల జారీ పురోగతిపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నోటీసుల జారీలో ఎటువంటి జాప్యాన్ని సహించబోమని, ఒక్క రోజులో 100 శాతం నోటీసుల జారీ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో నోటీసుల డెలివరీని వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా వెంటనే సంబంధిత ఓటర్లకు నోటీసులు అందజేయాలని సూచించారు. ఓటర్ల నుంచి నోటీసులు తిరిగి స్వీకరించిన తరువాయి 2లో..

## నాలుగురోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు

### నేడు గ్రూప్-1 అక్రమాలపై చర్చ



**అమరావతి, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్)** :నాలుగు రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరిగింది. ఇందులో సమావేశాల షెడ్యూల్‌ను ఖరారు చేశారు. మంగళవారం బీసీ రిజర్వేషన్ నివేదిక ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. మొత్తం 9 ఆర్డినెన్స్ లను బిల్లుల రూపంలో ప్రవేశపెట్టాలని బీఏసీలో తీర్మా నించారు. 19న గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్ 1పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని బీఏసీలో నిశ్చయించారు.

సమయంతో సంబంధం లేకుండా అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి సీఎం చంద్రబాబు, మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, చీఫ్ విప్ ఆంజనేయులు హాజరయ్యారు.

## ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లపై కక్షగడతారా?

- పోలీసులతోనే గంజాయి, మద్యం సరఫరా - మాజీ సిఎం వైఎస్ జగన్



**అమరావతి, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :** ప్రభుత్వ ఉద్యోగులపై, అందులోనూ టీచర్లపై మరీ ఇంత కక్షగడతారా? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి మాజీ సిఎం జగన్ సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మొదటి రోజు వైఎస్ఆర్ కడప, రెండో రోజు అనంతపురం, సత్యసాయి జిల్లాలకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయ సంఘాల టీచర్లు ఏం నేరం చేశారని సస్పెండ్ చేశారో చెప్పాలని కోరారు. వారు ఉద్యోగంలో చేరే నాటికి లేని టెట్ ఇప్పుడు ఇన్ని సంవత్సరాల తర్వాత రాయాలి అన్న నిబంధన వల్ల లక్ష మందికిపైగా సీనియర్ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆ నిబంధన నుంచి తమను మినహాయించాలని కోరారు. వారికి మద్దతు

వినతిపత్రం ఇవ్వ డమే నేరమా? అని ప్రశ్నించారు. రెడ్‌బుక్ అరాచక జంగిల్‌రాజ్ చివరకు ప్రభుత్వ టీచర్లనూ వదిలిపెట్టడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పనిని ఉపాధ్యాయులు చేయడమే తప్పా? అని ప్రశ్నించారు. సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, అదే సమస్యను రాజకీయ కోణంలో చూసి టీచర్లకు రాజ కీయాలను అంటగట్టడం దారుణ మన్నారు. ఒపిఎస్‌తో ఉద్యోగులకు ఆశ చూపా రని, చివరకు జిపిఎస్‌ను కూడా అమలు చేయలేద న్నారు. వారికి దాదాపు రూ.35 వేల కోట్ల నుంచి రూ.40 వేల కోట్ల బకాయిలు పెట్టారని పేర్కొన్నారు. న్యాయంగా రావాల్సిన డబ్బుల కోసం ఉద్యోగులు ఎదురుచూస్తుంటే ఒక్కపైసా ఇవ్వకుండా వారికి సస్పెన్షన్లను బహు మానంగా ఇస్తున్నారన్నారు. ఐదుగురు టీచర్లపై సస్పెన్షన్లను వెంటనే ఎత్తివేయాలని, వారికి క్షమాపణ చెప్పి చేసిన తప్పును సరిదిద్దు కోవాలని కోరారు. లేకపోతే ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుంటామని హెచ్చ రించారు. తరువాయి 2లో..

## సీఎం విజయ్ రోజుకు 20 గంటలు పనిచేస్తారు ఆధవ్ అర్జున



**తమిళనాడు ఆగస్టు 18 :** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ప్రతిరోజూ 20గంటలు పని చేస్తారని ఆ రాష్ట్రమంత్రి ఆధవ్ అర్జున వెల్లడించారు. రోజూ ఉదయం 4గంటలకే తన దినచర్యను ప్రారంభిస్తారని.. ఆ తర్వాత మంత్రులతో సంబంధిత శాఖల్లోని సమస్యలు, ఆరోజు చేపట్టాల్సిన పనుల గురించి చర్చిస్తారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం ఎటువంటి సంబరాలు చేసుకోకుండా రాష్ట్రం కోసం పని చేస్తున్నారని కొనియాడారు. చెన్నైలో జరిగిన 'ఇండియా టుడే తమిళనాడు కాంక్లేవ్'లో మాట్లాడుతూ విజయ్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

'ఎన్నికల్లో గెలిచాను కదా అని మా సీఎం విశ్రాంతి తీసుకోవట్లేదు. ప్రభుత్వానికి ఉన్న సవాళ్లను గుర్తించడానికి అధికారులతో చర్చలు జరుపుతున్నారు. ప్రజల ఇబ్బందులు, మంత్రిత్వ శాఖలలోని సమస్యల పరిష్కరించడంపైనే దృష్టి సారించారు. ప్రజల కోసం మాత్రమే పని చేయాలని మాకు సూచించారు. ఎప్పుడు చూసినా ఏం చేయాలి? ఎలా చేయాలి? దీని తర్వాత ఇంకేం చేయాలి? ఇంకా ఎంత మెరుగ్గా చేయగలం? అనే ఆలోచనల్లోనే ఉంటారు. తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

# స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం

క్యాబినెట్ పెట్టి నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చెప్పారు. 2024 ఎన్నికల్లో ఈ స్థాయి గెలుపుకు కారణం బిసిల వల్లేనని చెప్పుకొచ్చారు. 94శాతం స్ట్రయిక్ రేట్ 57శాతం ఓట్లు వచ్చాయంటే అది బిసిల వల్ల, నాయకత్వంపై ఉన్న నమ్మకం వల్ల మాత్రమేనని పేర్కొన్నారు. బిసిలకు న్యాయం చేయాలని తాను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు ఎన్నికలకు ముందే నిర్ణయం తీసుకున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారు. ఈ రెండు అంశాలకు సంబంధించిన నిబంధనలు చట్టాల్లో ఉన్నాయని వివరించారు. అర్బన్ లోకల్ బాడీల్లో మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకునే విధానం ఉంటుందని చంద్రబాబు వెల్లడించారు. రాబోయే రోజుల్లో 28 జిల్లా పరిషత్‌లు ఏర్పడే అవకాశం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లను కాపాడటంలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు అండగా ఉంటుందనే విషయాన్ని ఈ నిర్ణయం మరోసారి నిరూపించిందన్నారు. టీడీపీ ఆవిర్భావానికి ముందు రాజకీయాల్లో ఫ్యూడలిజం ఉండేదని చంద్రబాబు వ్యాఖ్యా నించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలనే ఆలోచనతో ముందుకెళ్లారని తెలిపారు. ఎర్రం నాయుడు, కేఈ కృష్ణమూర్తి, అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు, తెలంగాణలో దేవేందర్ గౌడ్ వంటి నాయకులను రాజకీయంగా ముందుకు తీసుకురావడంలో ఎన్టీఆర్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు పేర్కొన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చామని చంద్రబాబు గుర్తుచేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత బీసీలకు అన్యాయం జరిగిందని అన్నారు. అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ఎంఎస్ 176ను హైకోర్టులో సవాలు చేయగా.. న్యాయస్థానం దానిని కొట్టివేసిందని, అయితే ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించలేదని చంద్రబాబు విమర్శించారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 24.5 శాతానికి తగ్గించారని వ్యాఖ్యానించారు. బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వడంలో టీడీపీకి ముందు, టీడీపీ తర్వాత అనే చర్చ జరగాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 2019లో వైకాపా ప్రభుత్వం వచ్చాక బీసీలకు అన్యాయం జరిగింది. రిజర్వేషన్ల పెంపుపై కొందరు హైకోర్టుకు వెళ్లారు. ఉన్నత న్యాయస్థానం ఆ జీవోను కొట్టేసినా గత ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లలేదు. బీసీలకు ద్రోహం చేయడంలో వైకాపా నాయకుడు జగన్ నంబర్ వన్. 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారు. దీంతో వైకాపా హయాంలో 16,800 మంది బీసీ నేతలు నష్టపోయారు. ఎంపీటీసీ నాగరాజును కర్నూలు ఎంపీగా చేసిన ఘనత ఎన్డీయేది. వడ్డెర మహిళ దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చాం అని అన్నారు. వైకాపా హయాంలో అనేక మంది బీసీ నేతలను వేధించారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడిని ఇబ్బంది పెట్టారు. తెదేపాకు మద్దతుగా ఉన్నారని అనేక మంది బీసీలను హత్య చేశారు. ఆయా వర్గాలపై కిరాతకంగా ప్రవర్తించారు. 56 బీసీ కార్పొరేషన్ల పేరిట నాటకాలు ఆడారు. డీఎస్సీపై 350 కేసులు వేసి ఇబ్బందులు పెట్టారు. ఉపాధ్యాయ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లపై కోర్టుకు వెళ్తే చరిత్రహీనులుగా మిగులుతారు.. జాగ్రత్త.

## భాజపా ఉపాధ్యక్షులుగా
# పురందేశ్వరి, రామ్‌మాధవ్

ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా ఎంపీ కె.లక్ష్మణ్ సేవలందించారు. వీరెవరికీ కొత్త జట్టులో స్థానం లభించలేదు. ఏపీ నుంచి రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు(ఆమె 2020-23 మధ్య పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు). ఏపీకి చెందిన రామ్ మాధవ్ ఉపాధ్యక్ష పదవికి దిల్లీ నుంచి ఎంపికయ్యారు. అన్ని విభాగాల సంయుక్త సమన్వయకర్తల్లో ఒకరిగా విష్ణువర్ధన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ ముగ్గురు తప్పితే తెలుగు రాష్ట్రాల నుంచి ఇంకెవరికీ స్థానం దక్కలేదు. ఏపీకి చెందిన సత్యకుమార్‌యాదవ్‌ను కార్యదర్శిగా తప్పించారు. ఇటీవలే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి వచ్చిన సందీప్ పాఠక్‌కు కార్యదర్శిగా అవకాశమిచ్చారు. కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీని ప్రధాన కార్యదర్శిని చేశారు. అనుభవం, ప్రాంతం, సామాజిక కూర్పును దృష్టిలో పెట్టుకుని ఎంపిక చేసినట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి.

## తెదేపాకు అండగా ఉన్నారనే బీసీలపై జగన్ కక్ష
## మంత్రి అచ్చెన్నాయుడు

మాయమాటలు చెప్పారు. పెంచిన రిజర్వేషన్లపై కోర్టులో కేసు వేయించి వాటిని అమలు చేయకుండా అడ్డంకులు సృష్టించారు. హైకోర్టు ఆ జీవోను కొట్టివేసింది. బాధ్యత గల ప్రభుత్వం అయితే అప్పుడే సుప్రీంకోర్టుకు వెళ్లాలి. కానీ అలా జరగలేదు. ఆదరాబాదరాగా 24 శాతంతో స్థానిక ఎన్నికలు నిర్వహించారు. దీంతో బీసీలకు చాలా అన్యాయం జరిగింది. సర్పంచ్‌లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మేయర్ పదవులు చాలా వరకు బీసీలకు దక్కలేదు.

నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో బీసీలకు సంబంధించిన పాత రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చాం. సకాలంలో స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోతాయి. అక్టోబర్‌లోపు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం. ఈ నేపథ్యంలోనే సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మంత్రివర్గ సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు" అని అచ్చెన్నాయుడు చెప్పారు.

**వైకాపా హయాంలో 16,800 పదవులను బీసీలు కోల్పోయారు: సవిత**

వైకాపా ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గించడంతో 16,800 పదవులను బీసీలు కోల్పోయారని మంత్రి సవిత ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల కోసం బడ్జెట్ కేటాయింపులు పెంచడంతో పాటు గీత కార్మికులు, వడ్డెరలు, నాయీ బ్రాహ్మణులు, చేనేతలు, మత్స్యకారులకు పలు ప్రత్యేక ప్రయోజనాలు కల్పించిందన్నారు. బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేశామని, నామినేటెడ్ పోస్టుల్లోనూ 34 శాతం రిజర్వేషన్లకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకోవడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లడం శుభవార్త అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైకాపా హయాంలో బీసీలను అణచివేయాలని ప్రయత్నించారని చెప్పారు. తెదేపా బీసీ నేతలపై కేసులు పెట్టారని.. ఎంతోమందిని పొట్టన పెట్టుకున్నారన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన తోట చంద్రయ్యను నడిరోడ్డుపై హత్య చేశారని.. నందం సుబ్బయ్య, అమర్నాథ్ గౌడ్‌ను చంపేశారన్నారు.

## ఎస్.ఐ.ఆర్.లో
## నోటీసుల జారీ, హియరింగ్‌పై ప్రత్యేక దృష్టి

వెంటనే సంబంధిత వివరాలను అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఉత్తర నియోజకవర్గ పరిధిలో పూర్తయిన హియరింగుల వివరాలను తప్పనిసరిగా బీఎల్వో యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనూ ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. గాజువాక నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నోటీసులను తక్షణమే జారీ చేయాలని స్పష్టం చేశారు. నోటీసుల డెలివరీ, హియరింగ్, వివరాల అప్‌డేషన్ వంటి ప్రక్రియల్లో జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, అదనపు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

# ఉరిశిక్షను రద్దు చేయండి

**– ఇతర సులువైన మరణాలను ప్రసాదించండి**
**– సుప్రీంలో దాఖలైన పిటిషన్ కొట్టివేత**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 18 : మరణశిక్ష పడిన దోషులను ఉరిశిక్ష నుంచి తప్పించి, సులువుగా మరణించే ప్రక్రియను చేపట్టాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. భారతీయ శిక్షా స్మృతిలో భాగంగా కొన్ని కేసుల్లో ఉరి తీస్తున్న విషయం తెలిసిందే. అయితే ఉరి వేసి దోషిని చంపే ప్రయత్నాలను ఆపేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. ఉరికి బదులుగా, మరేదైనా నొప్పిలేని విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. కాలం చెల్లిన ఉరి విధానాన్ని బహిష్కరించి, దాని స్థానంలో నొప్పి లేకుండా మరణశిక్షను అమలు చేసే విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ సుప్రీంలో పిటీషన్ దాఖలైంది. అయితే ఆ పిటీషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఇక ఈ కేసులో ఇదే తుది తీర్పు కాదని, భవిష్యత్తులో ఈ అంశాన్ని మళ్లీ ప్రస్తావించవచ్చు అని, ఒకవేళ ప్రత్యామ్నాయ మరణాలపై ఏవైనా శాస్త్రీయ ఆధారాలు ఉంటే, దాని ప్రకారం మరణశిక్షను అమలు చేయవచ్చని కోర్టు తన తీర్పులో అభిప్రాయపడింది. ప్రస్తుతం రిట్ పిటీషన్‌ను డిస్మిస్ చేస్తున్నామని, కానీ భవిష్యత్తులో రాజ్యాంగం ధర్మాసనం ఈ విధానంపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉంటుందని కోర్టు తెలిపింది. శాస్త్రీయ విధానాల్లో మరణశిక్షను అమలు చేసే అంశంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని స్వేచ్ఛగా తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా 2017లో ఈ పిల్ దాఖలు చేశారు. సీఆర్పీసీలోని సెక్షన్ 354(5) కింద ఉరి ద్వారా మరణశిక్షను అమలు చేసే వారు. అయితే ఆ సెక్షన్‌ను సవాల్ చేస్తూ కోర్టులో పిటీషన్ వేశారు. మరణశిక్ష అమలులో భాగంగా ఉరికి బదులుగా ప్రాణాంతక ఇంజెక్షన్ ఇవ్వాలని పిటీషనర్ అభిప్రాయపడ్డారు. అనేక దేశాలు ఉరి తీయడానికి బదులుగా ప్రత్యామ్నాయ రీతిలో మరణశిక్షలను అమలు చేస్తున్నాయన్నారు. మరణశిక్ష అమలు రీతిలపై ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి తెలిపారు. విషపూరిత ఇంజెక్షన్ ద్వారా మరణశిక్ష అమలు చేసే విధానం విజయవంతంగా జరగడంలేదని సీనియర్ న్యాయవాది మీనాక్షి ఆరోరా వాదించారు. ఈ అంశంలో కమిటీని ఏర్పాటు చేయాలని ఆ న్యాయవాది కోరారు.

## 29న రైతు పంచాయితీకి సిద్ధం వుతున్న
# పంజాబ్ రైతులు

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 18 :** ప్రతిపాదిత భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా పంజాబ్ రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా జగ్జీత్ దల్లేవాల్ నేతృత్వంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 29న దేశ రాజధానిలో 'రైతు పంచాయతీ' జరుగనున్నది. కాగా ఆదివారం ఢిల్లీ మార్చ్‌కు బయలుదేరిన వందలాది మంది రైతులను పంజాబ్ వైపున గల ఖానౌరీ సరిహద్ద వద్ద జింద్ పోలీసులు అడ్డుకున్నారు. బారికేడింగ్‌తో ఆ మార్గాన్ని సీల్ చేశారు. జగ్జీత్ దల్లేవాల్ హర్యానా– పంజాబ్ సరిహద్దులోని దాతాసింగ్ వాలా గ్రామం నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వరకు 'కిసాన్ బచావో పాదయాత్ర నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇది ఆగస్టు 29న రాజధానిలో 'రైతు పంచాయతీ'తో ముగుస్తుందని తెలియజేశారు. క్రిసాన్ మోర్చా ప్రతినిధులకు హర్యానా అధికారులకు మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

## ఓర్వకల్లు డ్రోన్ సిటీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు

**అన్నిరంగాల్లో పెరిగిన డ్రోన్ వినియోగం**
**ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో పారిశ్రామికవేత్తల రాక**
**డ్రోన్ల ఎగమతితో పెరగనున్న దేశ ఖ్యాతి**
**డ్రోన్ కంపెనీల సిఇవోలతో రామ్మోహన్ నాయుడు భేటీ**

**కర్నూలు, ఆగస్ట్18 :** డ్రోన్ సిటీకి దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రానుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుఅన్నారు. అన్ని రంగాల్లో ఇప్పుడు డ్రోన్‌ల వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. కర్నూలు సమీపంలోని ఓర్వకల్లు మండలం పాలకొలను వద్ద ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీలో వివిధ డ్రోన్ సంస్థలకు చెందిన సీఈవోలతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 6 లక్షల డ్రోన్‌ల అవసరం ఉండగా.. ప్రస్తుతం 40 వేల డ్రోన్లు మాత్రమే ఉన్నాయని వివరించారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ చూసి.. డ్రోన్ కంపెనీలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఓర్వకల్లులో 600 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఈ సిటీలో డ్రోన్ల తయారీ, ప్రొడక్షన్, శిక్షణ అన్ని ఉంటాయని వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు ఉంటాయని అన్నారు. డ్రోన్ శక్తిని వాటి పనితీరును ప్రధాని మోదీ గుర్తించారని చెప్పారు. మన టెక్నాలజీని ఉపయోగించి మనమే డ్రోన్ తయారు చేసి.. విదేశాలకు ఎగుమతి చేయాలని ప్రధాని మోదీ సంకల్పించారని గుర్తు చేశారు. విదేశాల నుంచి డ్రోన్ల దిగుమతిని కేంద్రం నిషేధించిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఈ డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భారతదేశంలోనే తొలి అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వివిధ డ్రోన్ కంపెనీలతో సమీక్ష నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకోంటామని తెలిపారు. 150 కంపెనీలకు చెందిన డ్రోన్ సంస్థల ప్రతినిధులతో ఈ కార్యక్రమం నిర్వహిచడం పట్ల కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే అసెంబ్లీలో డీఎస్సీ-2025పై చర్చకు రావాలని మంత్రి నారా లోకేశ్ ఆహ్వానిస్తే.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పించుకుని తిరుగుతున్నారని రామ్మోహన నాయుడు ఎద్దేవా చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లపై కక్షగడతారా?

**తరువాయి.. : పోలీసులే గంజాయి సరఫరా చేస్తే ఎలా?**

గంజాయి, మద్యం అక్రమ రవాణాను అరికట్టాల్సిన పోలీసుల వాహనంలోనే గంజాయి, మద్యం బాటిళ్లు సరఫరా జరుగుతుంటే రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దారుణంగా దిగజారిపోయాయో చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం మరొకటి లేదని జగన్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, శంఖవరప్పాడు వద్ద జరిగిన ఘటనను ఏదో ఒక్క ఘటనగా కొట్టిపారేయ లేమని, రెండేళ్లుగా వ్యవస్థలను ప్రజల కోసం కాకుండా రాజకీయ కక్షసాధింపులకు, ప్రత్యర్థుల గొంతు నొక్కడానికి, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికి, ఎమ్మెల్యే లతో కలిసి కలెక్షన్లు తెచ్చిపెట్టుకోవడానికి, వాడుకున్న ఫలితమే ఈ పతనమని తెలిపారు. ఈ నేపథ్యంలో, ఇద్దరు ఎస్‌ఐలు ప్రయాణిస్తున్న కారు, తాగిన మత్తులో ఉన్న డ్రైవర్ ఒక ఆటోను ఢీకొట్టడం, ఆటోలో ఉన్నవాళ్లు తీవ్రంగా గాయపడటం, యాక్సిడెంట్ అయిన తర్వాత ఆ కారును చుట్టుముట్టడం, ఆ కారులో ఉన్న ఇద్దరు ఎస్‌ఐలు మత్తులో ఉండటం, డిక్కీలో గంజాయి, మద్యం, పోలీస్ యూనిఫాం దొరకడంతో అక్కడున్న ప్రజలే జర్నలిస్టులుగా మారి వీడియో తీసి వాస్తవాలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేశారని తెలిపారు.

ఈ ఇద్దరు పోలీసు అధికారులు ప్రైవేటు పార్టీలు నిర్వహించారని, మద్యం, గంజాయి అక్కడ వాడారని, ఆ పార్టీలో పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారన్న సమాచారం మరింత దిగ్భ్రాంతి కలిగిస్తోందని తెలిపారు. ఘటనా స్థలం నుంచి కారులో ఉన్న ఆ ఇద్దరు పోలీసు అధికారులను స్థానిక టిడిపి నాయకులు తప్పించారన్న ఆరోపణలు కూడా అత్యంత తీవ్రమైనవని పేర్కొన్నారు.

## సీఎం విజయ్ రోజుకు 20 గంటలు పనిచేస్తారు
## ఆధవ్ అర్జున

ఆర్థిక వనరుల దుర్వినియోగాన్ని అరికట్టాలని, ప్రభుత్వ ప్రక్రియలన్నింటిలోనూ పారదర్శకత పాటించాలని విజయ్ మాకు తరచూ చెబుతుంటారు. రాష్ట్రంలోని అతిముఖ్యమైన సమస్య అవినీతి అని సీఎం (జవీ ఎఱయిఖఎ) బలంగా నమ్ముతారు. రాష్ట్రంలో ఆర్థిక వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి, ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను పెంచడానికి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లోనే మా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కానీ, కింది స్థాయిలో ఇంకా అవినీతి ఉంది. దశాబ్దాలుగా అధికార యంత్రాంగంలో పాతుకుపోయిన ఈ సమస్యను కూడా త్వరలోనే పూర్తిగా నివారిస్తాం' అని ఆధవ్ అర్జున పేర్కొన్నారు.

## దేశాభివృద్ధిని విపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి: నితిన్ నబీన్




విశాఖ: వికసిత భారత్ (2047 నాటికి) నిర్మాణమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (భాజపా) శ్రేణులు పనిచేయాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. త్యాగాలు, తపస్సు, సిద్ధాంతాల పునాదులపైనే భాజపా ఈ స్థాయికి చేరుకుందన్నారు. విశాఖలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తోపాటు నితిన్ నబీన్ పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో భాజపా, జనసేన, తెదేపా కూటమి ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కలిసి రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి పథకాలకు కేవలం శంకుస్థాపనలే కాదు.. ప్రారంభోత్సవాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, అమరావతి పునర్నిర్మాణ ప్యాకేజీ, రాయ్‌పూర్ - విశాఖపట్నం గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే వంటి అనేక పెద్ద ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. కాంగ్రెస్ నాయకులవి కేవలం నిరాశావాదపు మాటలని.. దేశాభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీకి నేషనల్ ఫస్ట్ కాదని.. సెల్ఫ్ ఫస్ట్ అని ఎద్దేవా చేశారు. కశ్మీర్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు దేశంలో జరుగుతున్న అభివృద్ధిని విపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని పేర్కొన్నారు.



# ఆప్ నేత సత్యేందర్ జైన్ అరెస్టు



ఆమ్‌ఆద్మీ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి సత్యేందర్ జైన్ అరెస్టయ్యారు. దిల్లీ జల్ బోర్డు (డీజేబీ)లో అవినీతికి సంబంధించి గతంలో నమోదైన కేసులో జైన్, బోర్డు మాజీ సీఈవో ఉదిత్ ప్రకాశ్ రాయ్‌తో పాటు ఆరుగురిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. డీజేబీలో ఓ మురుగునీటి శుద్ధి ప్రాజెక్టు టెండరు ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో వీరిని అదుపులోకి తీసుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ ఫిర్యాదుతో 2024 మే నెలలోనే ఈ వ్యవహారంపై కేసు నమోదైంది.

ఈ అరెస్టుపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. భాజపా ఆదేశాల మేరకే సత్యేందర్ జైన్ అరెస్టు జరిగిందని ఆరోపించారు. ఇలాంటి ధోరణి ఇంకెంతకాలం అని ప్రశ్నించిన కేజ్రీవాల్.. కొద్దిరోజుల కిందే ఆయన్ను జైల్లో పెట్టి ఇబ్బందులు పెట్టిన విషయం అందరికీ గుర్తుందన్నారు. ఈ కేసు కూడా బూటకమని తేలుతుందని, ఆప్‌తోపాటు దేశ ప్రజలు సత్యేందర్ జైన్‌కు మద్దతుగా నిలుస్తారన్నారు.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

### ముష్కరుల కదలికలపై కన్నేయాలి!

గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన వెనక ల్ఖైదా అనుబంధ సంస్థల ప్రమేయం ఉన్నట్లు అంతర్జాతీయ సంస్థలు గుర్తించాయి. ఐక్యరాజ్య సమితి కూడా దీనిని గుర్తించింది. భారత్‌లో దాడులకు అల్‌ఖైదా పథకాలు రచిస్తోందని, అనుబంధ సంస్థలను పూ÷-రోత్సహిస్తోందని అంటున్నారు. ఢిల్లీ ఎర్రకోట ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. ఎన్‌ఎస్‌జీ, ఎన్‌ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటికిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. తరవాత ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇస్లామిక్ టెర్రరిస్టులు లక్ష్యం భారత్ దాడులు జరిగిన ప్రతిసారీ రుజువు అవుతూనే ఉంది. ఈ విషయంలో వారికి గట్టి బుద్ది చెప్పకపోతే దేశం మరిన్ని దాడులకు గురికాక తప్పదు. ఇదిలావుంటే పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ హిందువులపై అక్కసు వెళ్లగక్కారు. దేశ విభజన సమయంలో దాదాపు 30 శాతంగా ఉన్న హిందువులు ఇప్పుడు 3 శాతానికి పడిపోయారు. బెదిరింపులు, ఒత్తిళ్లతో మతమార్పిళ్లు చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. పాక్‌లో ఇప్పుడున్న 3శాతం మంది హిందువుల ను పాక్ ముస్లింలు భరించే స్థితిలో లేరని జర్దారీ చేసిన వ్యాఖ్యలు మనకు ఓ హెచ్చరిక లాంటివి. ఈ క్రమంలో ప్రతి ఉగ్రదాడి వెనక పాక్ హస్తం ఉండడంతో పాటు, నిరంతరం అది ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూనే ఉంది. ఇటీవల పాక్‌కు చెందిన మాజీమంత్రి ఒకరు లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్‌కు శిష్యుడినని ప్రకటించుకున్నారు. ఇవన్నీ కూడా తేలికగా తీసుకోరాదు. కేవలం ఆపరేషన్ సిందూర్‌తో ఇది సమిసి పోలేదని గుర్తించాలి. ఎప్పటికప్పుడు దాడుల ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి కదలికలను ప్రజలు కూడా గుర్తించాలి. మన పక్కన ఎవరు ఏం చేస్తున్నారో కన్నేసి ఉంచాలి. ఎందుకంటే మత మార్పిళ్లు, దాడులు ఆయుధంగా ఇస్లామిక్ ఉగ్రవాదులు నిరంతరం పంజా విసురుతూనే ఉన్నారు.

పుణెలో టిసిఎస్ కంపెనీలో మతమార్పిడికి ఎలాంటి కుట్రలు చేశారు చూశాం. ఇవన్నీ ఓ పద్దతి ప్రకారం జరుగుతున్నాయి. ఇలాంటి ముష్కరులకు మనదేశంలో ఉండే స్థానం లేకుండా చేయాలి. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఏదో రకంగా ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదులతో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడుతున్నారు. ఇకపోతే గతంలో ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండడం మంచిది. ఎవరు ఎలా ఉంటున్నారో గుర్తించాలి. వారి నయవంచక మాటలకు నమ్మి పోసపోవద్దు. ముఖ్యంగా ఎక్కడెక్క ఇస్లామిక్ తీవ్రవాదులు

ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయిలో ప్రజజలు అప్రమత్తంగా ఉండాలి. కొత్తగా వస్తూ పోతున్న వారి కదలికలను గుర్తించాలి. ఎవరు ఎక్కడికి వెళు తున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా అధికారుల బాధ్యతలను భుజాన వేసుకోవాలి. దుర్ఘటనలు జరిగిన తరవాత చింతించే బదులు అనుమానంతో మన పనులు మొదలు పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకోకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండడం అలవర్చుకోవాలి. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో ఉన్నవారు కూడా మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని గతంలో రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థలు వేటాడుతూనే ఉన్నాయి. పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం వివిధ రూపాల్లో మనపై నిరంతరం దాడులకు పురమాయిస్తోంది. ఈ దేశంపై మారణ హోమం సృష్టిస్తున్న కొందరు మనదేశం ఏమయినా ఫర్వా లేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, మెట్రో స్టేషన్లలో ప్రజలే అనుమానంతో పరిశీలన చేయాలి. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం.

# ఫార్మాసిటీ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**- ఉద్యోగ భద్రత కల్పించాలని**
**ఫార్మాసిటీ యాజమాన్యానికి వినతిపత్రం**
**- కె.కె. రాజు, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**




**విశాఖపట్నం, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :** ఫార్మాసిటీ నిర్మాణం కోసం భూములు ఇచ్చి సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు, వారికి ఇచ్చిన హామీ మేరకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కె.కె. రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫార్మాసిటీ యాజమాన్యానికి నిర్వాసితుల సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. లంకెలపాలెం పరిధిలోని లేమర్తి గ్రామానికి చెందిన ఫార్మాసిటీ నిర్వాసితుల సమస్యలపై శ్రీ కె.కె. రాజు గారు, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ తిప్పల దేవన్ రెడ్డి గారితో కలిసి ఫార్మాసిటీ యాజమాన్య ప్రతినిధులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.కె. రాజు మాట్లాడుతూ, 2005 సంవత్సరంలో ఫార్మా పరిశ్రమ నిర్మాణం కోసం నిర్వాసితుల నుంచి భూములు తీసుకునే సమయంలో వారికి శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆ హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మాసిటీలోని పలు పరిశ్రమల్లో నిర్వాసి తులను తొలుత కాంట్రా క్టర్ ప్రాతిపదికన ఉద్యో గాల్లోకి తీసుకున్నారని, అనంతరం కొన్ని కంపెనీల్లో పనిచేస్తున్న నిర్వాసితులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించారని తెలిపారు. అయితే మరికొన్ని కంపెనీల్లో సంవత్సరాలుగా పనిచేస్తున్న నిర్వాసితులకు ఇప్పటికీ శాశ్వత ఉద్యోగాలు కల్పించకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. భూములు, ఇళ్లు కోల్పోయి ఫార్మాసిటీ నిర్మాణానికి సహకరించిన నిర్వాసిత కుటుంబాలు ప్రస్తుతం ఉద్యోగ భద్రత లేక ఆర్థికంగా, సామాజికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కె.కె. రాజు అన్నారు. భూములు కోల్పోయిన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఫార్మాసిటీ యాజమాన్యంపై ఉందని స్పష్టం చేశారు. ఫార్మాసిటీ నిర్వాసితులకు ఉద్యోగ భద్రత కల్పించడం, అర్హత ఉన్న ప్రతి నిర్వాసితుడికి శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించడం, ఇప్పటికే పనిచేస్తున్న వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించడం వంటి అంశాలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. నిర్వాసితుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి, వారికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఫార్మాసిటీ యాజమాన్యాన్ని కె.కె. రాజు కోరారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాతపాటి ఆర్‌ఎస్వీ ప్రసాద్ రాజు, పీఎస్ రాజు, నక్క రమణబాబు, పూర్ణానంద శర్మ, బోరా సోము నాయుడు, ఇళ్లపు వాసు, జీలకర్ర నాగేంద్ర, గొందేసి శ్రీనివాస రెడ్డి, గోడబా మనోజ్, పైడి రాజు, కోన రామారావు, బంధం నాగేష్, ఏర్ని రమణ, చిమ్మిటి శ్రీనివాస్, దొప్ప వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ అయిన ఇద్దరు బాలురను రెండు గంటల్లో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన భీమిలి సిఐ దివాకర్ యాదవ్



**భీమునిపట్నం, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :** విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ శంకబ్రత బగ్చి ఆదేశాలతో భీమిలి పోలీసులు మానవతా దృక్పథంతో స్పందించారు. భీమిలి మండలం మూలకుద్దు గ్రామానికి చెందిన ఇద్దరు బాలురు ఇంట్లో ఇబ్బందుల కారణంగా ఇంటి నుండి వెళ్లిపోగా, ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే భీమిలి సి.ఐ దివాకర్ యాదవ్ కి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందిన రెండు గంటలలోపే సి.ఐ మరియు టీం చురుగ్గా స్పందించి సాంకేతిక ఆధారాలతో ఇద్దరు బాలురను గుర్తించి, సురక్షితంగా తల్లి దండ్రులకు అప్పగించారు.వెంటనే స్పందించి పిల్లలను కాపాడినందుకు తల్లి దండ్రులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. పిల్లలు కనిపించకపోతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, భయపడవద్దని సి.ఐ ప్రజలకు సూచించారు.

## జీవీఎంసీ 1వ వార్డు లో ఇంటింటి తెలుగు దేశం



**భీమునిపట్నం ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్విస్తున్న ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం లో భాగంగా జీవీఎంసీ 1వ వార్డు లో మంగళవారం ఇంటింటి తెలుగు దేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతీ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఇటు సంక్షేమ పథకాలు అటు అభివృద్ధి కి ఏ విధంగా పని చేస్తుందో ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అంతే కాకుండా ఏవిధమైన సమస్యలు ఉన్నాయో తెలియజేయడం వాటిని భీమిలి నియోజక వర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం జీవీఎంసీ 1వ వార్డు అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు,మరియు బూత్ క్లస్టర్ కొప్పల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ నాయకులు నరవ రామారావు, గిడుతూరి పూర్ణ,గంటా ఆదినారాయణ,మీనా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన పెందుర్తి పోలీసులు




**పెందుర్తి, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :** పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, సబ్‌ఇన్‌స్పెక్టర్ విభూషణ రావు పెందుర్తి శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకోవడం, మంచి అలవాట్లను పెంపొందించుకోవడం ద్వారా జీవితంలో మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రత్యేకంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల ఆరోగ్యం, చదువు, కుటుంబం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని వివరించారు. మత్తు పదార్థాలను కలిగి ఉండటం, రవాణా చేయడం, విక్రయించడం లేదా సేవించడం వంటి వాటికి చట్టపరమైన చర్యలు మరియు శిక్షలు ఉంటాయని తెలియజేశారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు దగ్గర కాకుండా, ఇతరులు కూడా వాటికి బానిస కాకుండా అవగాహన కల్పించాలని సూచించారు.అదేవిధంగా సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారం నిజమని నమ్మకూడదని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, పాస్‌వర్డ్‌లు లేదా ఇతర రహస్య సమాచారాన్ని పంచుకోకూడదని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే చెడు ప్రభావాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని చెప్పారు.సైబర్ మోసాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, గుర్తు తెలియని లింకులు క్లిక్ చేయడం, తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించడం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలలో పొందిన ఈ అవగాహనను తమ తల్లిదండ్రులతో కూడా పంచుకోవాలని, ఇంట్లో కూడా మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సోషల్ మీడియా జాగ్రత్తలు, సైబర్ మోసాలపై తరచూ చర్చించుకుని కుటుంబ సభ్యులందరూ అప్ర మత్తంగా ఉండేలా చూడాలని సూచిం చారు.చిన్న వయస్సులోనే మంచి ఆలోచనలు, మంచి అలవాట్లు, క్రమశిక్షణ పెంపొం దించుకుంటే విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, తమ భవిష్యత్తును తామే చక్కగా నిర్మించుకోవాలని సబ్‌ఇన్‌స్పెక్టర్ విభీషణరావు గారు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూజా బొగ్గు లారీలను నిలుపుదల చేయాలి

**పరవాడ ప్రాంతం ప్రజలను కాలుష్యం నుండి కాపాడాలి.**
**సిఐటియు నాయకులు గని శెట్టి డిమాండ్.**




**పరవాడ, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** పరవాడ. మండల కేంద్రమైన పరవాడలో హిందూజా బొగ్గు లారీలు కాలుష్యంతో ప్రజల అల్లాడిపోతున్నారని వెంటనే బొగ్గు లారీలను ఈ మార్గం నుండి నిలుపుదల చేయాలని సిఐటియు నాయకులు గని శెట్టి సత్య నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం పరవాడ సినిమా హాల్ జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ హిందూజా యాజమాన్యం బొగ్గు లారీలను అతివేగంగా నడపడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్లు ధ్వంసం అవుతున్నాయని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని దీని వలన ద్విచక్ర వాహనాలు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రోడ్లు మరమ్మతు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎంఆర్ఓ ఆఫీస్ జంక్షన్ నుండి సినిమా హాల్ జంక్షన్ వరకు రోడ్లు పెద్ద పెద్ద గోతులతో నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. బొగ్గు లారీలు నుండి వచ్చే ధూళి రోడ్లపై పడి ద్విచక్ర వాహనదారులు కంట్లో పడడం వలన అనేక ప్రమాదాలు జరుగు తున్నాయని ఈ మార్గంలో ప్రజలు ప్రయాణించడమే కష్టంగా మారుతుందని అన్నారు. ఇప్పటికైనా హిందూజా యాజ మాన్యం బొగ్గు రైలు మార్గం ద్వారా తీసుకోవాలి తప్ప రోడ్డు మార్గం ద్వారా చేయడం వలన ప్రజల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని లంకెలపాలెం బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందని పూర్తిగా హిందూజే యాజమాన్యం చేస్తున్న నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని వెంటనే రోడ్లు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు రోడ్లపై ట్యాంకర్ల ద్వారా నీరు జల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే హిందూజా యాజమాన్యానికి బొగ్గు రైలు మార్గంగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.గోవిందరాజు, వర్తక సంఘం నాయకులు జి.శ్రీనివాసరావు, గురునారావు, సత్తిబాబు, వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు

## పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత

**అవనిగడ్డ:** పేదల వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రీ-ఎంబర్సుమెంట్ చెక్కులు, ఎల్‌ఓసీ పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ 30మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ.9,49,899లు ఆర్థిక సహాయం అందచేశారు.

## కేజీహెచ్ లో ఉధృతంగా కొనసాగుతున్న జూనియర్ వైద్యుల ఆందోళన...

**పరవాడ, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** జూనియర్ వైద్యులు లేకపోవడంతో కేజీహెచ్ వైద్య విభాగంలో రోగులకు తప్పని తీవ్ర ఇక్కట్లు... అనేక వార్డుల్లో, ఓపి తనిఖీ గదుల్లో జూనియర్ వైద్యులు లేకపోవడంతో రోగులు తీవ్ర నిరాశతో వెను తిరుగుతున్నారు..



# ఆహార ఏకాగ్రత



పని మీద ఏకాగ్రత కుదరటం లేదా? అయితే ఆహారం మీద ఓసారి దృష్టి సారించండి. కొన్నిపదార్థాలు, పానీయాలు మెదడు పనితీరును మెరుగు పరచి, ఏకాగ్రత పెరగటానికి తోడ్పడతాయి.

ఆహారం అనగానే ఎంతసేపూ బరువు తగ్గటం, శరీర సామర్థ్యం, గుండె ఆరోగ్యం, ఆయుష్షు వంటివే గుర్తుకొస్తాయి. కానీ మనం తీసుకునే ఆహారం ఒక్క శరీరం మీదే కాదు.. మెదడు, మనసు మీదా ప్రభావం చూపుతాయి. వయసు మీద పడుతున్నకొద్దీ శరీరంతో పాటు మెదడుకూ వృద్ధాప్యం వస్తుందన్నది కాదనలేని సత్యం. కానీ సరైన ఆహార పదార్థాలు తినటం ద్వారా అలసట, నిస్సత్తువ తగ్గించుకోవచ్చు. ఒత్తిడిని నియంత్రించుకోవచ్చు. ఇవన్నీ పరోక్షంగా మెదడుకు చురుదనం పెంచుతాయి. ఏకాగ్రత తగ్గకుండా చూస్తాయి.

కెఫీన్ అప్రమత్తం : తక్కువ సేపే ప్రభావం చూపినా కెఫీన్ ఏకాగ్రత పెరగటానికి బాగానే తోడ్పడుతుంది. అందుకేనేమో ఉదయం పూట కప్పు కాఫీ తాగితే ప్రాణం లేచి వస్తుంది. మగత, నిస్సత్తువ పారిపోతాయి. మనసు కుదురుగా పనిచేస్తుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. ఒక్క కాఫీలోనే కాదు, చాక్లెట్లు, శక్తినిచ్చే పానీయాల్లోనూ కెఫీన్ ఉంటుంది. అయితే దీని విషయంలో మితం పాటించటం మంచిది. మితిమీరితే లాభం కన్నా నష్టమే ఎక్కువ.

చక్కెర చురుకు : మెదడుకు శక్తినిచ్చేది చక్కెరే. ఇది టీ, కాఫీల్లో వాడుకునే మామూలు పంచదార కాదు. మనం తినే పిండి పదార్థాలు, చక్కెరల నుంచి పుట్టుకొచ్చే గ్లూకోజు. కాబట్టి ఏకాగ్రత కుదరనప్పుడు ఓ గ్లాసు పండ్ల రసం తాగి చూడండి. దీనిలోని సహజ చక్కెర మెదడుకు చురుదనం కలిగిస్తుంది. జ్ఞాపకశక్తి, ఆలోచనలు, మానసిక సామర్థ్యం ఇనుమడిస్తాయి. తీపి మరీ ఎక్కువైనా ప్రమాదమే. ముఖ్యంగా కేలరీలు తప్ప పోషకాలు లేని తీపి పానీయాలు మెదడు సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. చక్కెర కలిపి చేసే పానీయాల కన్నా పండ్లు తినటం, పండ్ల రసాలు తాగటం మేలు.

అనల్ప బలం : ఉదయం పూట తినే అల్పాహారం రోజంతా సాగే జీవక్రియలకు బీజం వేస్తుంది. ఇది శరీరానికి బలాన్ని చేకూర్చటమే కాకుండా స్వల్పకాల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరగటానికి తోడ్పడుతున్నట్టూ అధ్యయనాలు చెబుతున్నాయి. అల్పాహారం తిన్నవారు చదువుల్లో బాగా రాణిస్తున్నట్టు విద్యార్థులపై నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. అలాగని సుష్టుగా లాగిస్తే నిద్రమత్తుతో ఏకాగ్రత కొరవడే ప్రమాదముందనీ గుర్తించాలి.

చేపల చేవ కొవ్వుతో కూడిన చేపలు ఏకాగ్రత పెరగటానికి ఎంతగానో తోడ్పడతాయి. వీటిల్లో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు దండిగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యానికి చాలా కీలకం. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉండే ఆహారం తినేవారికి డిమెన్షియా, పక్షవాతం, మేధోశక్తి క్షీణత తలెత్తే అవకాశం తక్కువని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఇలాంటి కొవ్వులు జ్ఞాపకశక్తిని పెంచటంలో ముఖ్య భూమిక పోషిస్తాయి. అందుకే చురుకైన మెదడు కోసం వారానికి రెండు సార్లు చేపలు తినాలన్నది నిపుణుల సూచన.

గింజపప్పుల తోడు : విషయ గ్రహణ సామర్థ్యాన్ని పెంచే ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు బాదం, జీడిపప్పు వంటి గింజపప్పుల్లోనూ దండిగా ఉంటాయి. వీటితో రాగి, మాంగనీసు, సెలీనియం వంటి పోషకాలూ అదనంగా లభిస్తాయి. నాడులు సజావుగా పనిచేయటానికివి అత్యవసరం. గింజపప్పులతో మానసిక స్థితి మెరుగవుతున్నట్టూ కొన్ని అధ్యయనాల్లో తేలింది. ఇది ఏకాగ్రత ఇనుమడించటానికీ దోహదం చేస్తుంది. ఎప్పుడైనా అస్థిమితంగా అనిపిస్తే కాస్త బాదం పలుకులో, జీడిపప్పులో నోట్లో వేసుకొని చూడండి.

ముడిధాన్యం మురిపెం

ఒంట్లో ఏ అవయవమైనా.. ముఖ్యంగా గుండె, మెదడు పనితీరు రక్త ప్రసరణ మీదే ఆధారపడి ఉంటుంది. రక్త ప్రసరణ సాఫీగా సాగితే మెదడు చురుకుదనమూ పెరుగుతుంది. ఇందుకు పొట్టుతీయని ముడిధాన్యాలు ఎంతగానో తోడ్పడతాయి. వీటిల్లోని పీచు రక్తంలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్తనాళాల్లో పూడికలు ఏర్పడకుండా కాపాడతాయి. ముడిధాన్యాల్లో పీచుతో పాటు విటమిన్ ఇ కూడా ఉంటుంది. ఇది మరో ప్రయోజనం.

గుడ్డు వెరీ గుడ్డు : గుడ్లలో కొలీన్ అనే పోషకం ఉంటుంది. ఇది కణస్థాయిలో తలెత్తే వాపు ప్రక్రియను తగ్గిస్తుంది. విషయ గ్రహణ సామర్థ్యం తగ్గకుండానూ కాపాడుతుంది. గుడ్లు రక్తంలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం మోతాదులనూ పెంచుతాయి. ఇది మెదడులో సెరటోనిన్ హార్మోన్ ఉత్పత్తి కావటానికి తోడ్పడుతుంది. సెరటోనిన్ మూలంగా మానసిక స్థితి మెరుగువుతుంది. దీంతో ఏకాగ్రత కూడా పెరుగుతుంది.

ఇతర జాగ్రత్తలూ.. : ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరగటానికి ఆహారంతో పాటు ఇతరత్రా కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవటం తప్పనిసరి.

కంటి నిండా నిద్రపోవాలి.

ఒంట్లో నీటిశాతం తగ్గకుండా చూసుకోవాలి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

ధ్యానం, ప్రాణాయామం వంటివి సాధన చేయాలి.

# అరికాళ్ల మంట పోయేదెలా?



సమస్య: నాకు 80 ఏళ్లు. నాలుగేళ్లుగా అరికాళ్ల మంటలతో బాధపడుతున్నా. మడమలు, వేళ్లు మొద్దుబారినట్టూ ఉంటున్నాయి. ఉదయం కన్నా సాయంత్రం వేళలో బాధ ఎక్కువగా ఉంటుంది. మధుమేహం లేదు. అరికాళ్ల మంట తగ్గటానికి తేలికైన పరిష్కారం తెలియజేయండి.

- డి.ప్రసాదరావు

సలహా: అరికాళ్ల మంటకు మూలం నాడులు దెబ్బతినటం. దీనికి కారణమేంటన్నది కచ్చితంగా తెలుసుకోవటం ముఖ్యం. సాధారణంగా మధుమేహంతో బాధపడేవారిలో నాడులు దెబ్బతినే అవకాశం ఎక్కువ. మీరు మధుమేహం లేదని అంటున్నారు కాబట్టి విటమిన్ బి12, థైరాయిడ్ లోపం వంటి ఇతరత్రా సమస్యలేవైనా ఉన్నాయేమో చూసుకోవాల్సి ఉంటుంది. వృద్ధాప్యంలో తిన్న ఆహారం సరిగా జీర్ణం కాదు. శరీరం పోషకాలను గ్రహించుకోలేదు. దీంతో విటమిన్ల లోపం తలెత్తుతుంది. ముఖ్యంగా వృద్ధుల్లో విటమిన్ బి12 లోపం ఎక్కువ. నాడులు సజావుగా ఉండటానికి, ఇవి సక్రమంగా పనిచేయటానికి విటమిన్ బి12 అత్యవసరం. ఇది లోపిస్తే నాడుల మీదుండే రక్షణ పొర దెబ్బతింటుంది. దీంతో నాడుల లోపలి భాగం పైకి తేలి.. కాళ్లలో తిమ్మిర్లు, మండినట్టు అనిపించటం, నడుస్తుంటే తూలటం వంటి ఇబ్బందులు పొడసూపుతాయి. కాబట్టి మీరు విటమిన్ బి12 మోతాదు పరీక్ష చేయించుకోవటం మంచిది. ఒకవేళ బి12 తక్కువుంటే మాత్రలు, ఇంజెక్షన్లు తీసుకోవాలి. థైరాయిడ్ సమస్యతోనూ అరికాళ్లలో మంటలు రావొచ్చు. థైరాయిడ్ హార్మోన్ లోపిస్తే ఒంట్లోంచి నీరు సరిగా బయటకు పోదు. దీంతో కణజాలాలు ఉబ్బుతాయి. ఫలితంగా నాడుల మీద ఒత్తిడి పడి దెబ్బతినే ప్రమాదముంది. అందువల్ల థైరాయిడ్ హార్మోన్ పరీక్ష చేయించుకోవాలి. ఇది తక్కువుంటే మందులు వాడుకోవాలి. దీంతో సమస్య కుదురుకుంటుంది. మీరు ఏవైనా మందులు వాడుతున్నారో తెలియజేయలేదు. కొన్ని మందులను దీర్ఘకాలంగా వాడుతున్నా అరికాళ్ల మంటలు తలెత్తొచ్చు. అలాగే కాళ్లలో స్పర్శ ఎలా ఉందన్నదీ చూడాల్సి ఉంటుంది. మీరు ఒకసారి డాక్టర్‌ను సంప్రదిస్తే తగు పరీక్షలు చేసి మందులు సూచిస్తారు.

# విటమిన్ సి అతిగా వద్దు



జలుబు లక్షణాలు కనిపించగానే కొందరు విటమిన్ సి మాత్రలను కొనుక్కొని వేసుకుంటుంటారు. ఇది జలుబు తగ్గటానికి తోడ్పడుతుందని చాలామంది నమ్మకం. మన శరీరానికి అవసరమైన ముఖ్య విటమిన్లలో విటమిన్ సి ఒకటి. నీటిలో కరిగే విటమిన్ల రకానికి చెందిన ఇది యాంటీ ఆక్సిడెంట్‌గానూ పనిచేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే విటమిన్ సి జలుబు వైరస్‌లను అడ్డుకుంటున్నట్టు కచ్చితంగా నిరూపణ కాలేదు. జలుబు తగ్గటంలో దీని ప్రభావం అంతంతేనని పరిశోధనలు చెబుతున్నాయి. సాధారణంగా మనం తినే ఆహారంతోనే ఇది లభిస్తుంది. రోజుకు 4-6 సార్లు పండ్లు, కూరగాయలు తింటే చాలు. రోజుకు మనకు 65-100 మిల్లీగ్రాముల విటమిన్ సి అవసరం. దీన్ని 2,000 మిల్లీగ్రాముల కన్నా ఎక్కువగా తీసుకుంటే వికారం, వాంతులు, విరేచనాలు, కిడ్నీలో రాళ్లు, ఛాతీలో మంట, కడుపునొప్పి వంటి దుష్ప్రభావాలు తలెత్తుతాయి.

# జగన్మాత మధుర మీనాక్షి





జగన్మాత మీనాక్షి వెలసిన క్షేత్రం తమిళనాడులోని మదురై. లయ కారకుడైన పరమేశ్వరుడు సుందరేశ్వరుడిగా ఇక్కడ నెలకొని వున్నారు. మీనాక్షి, సుందరేశ్వరుల ఆశీస్సులతో పునీతమైన మహాక్షేత్రమిది. ద్రవిడ వాఙ్మయానికి వేల సంవత్సరాలనుంచి మదురై క్షేత్రం కేంద్రంగా ఉంది.వైగై నది తీరంలోని ఈ క్షేత్రం నిత్యం వేలాదిమంది భక్తులతో సందడిగా ఉంటుంది. 2500 ఏళ్ల క్రితమే సుందరేశ్వర్ ఆలయం ( మీనాక్షి అమ్మవారి ఆలయం) నిర్మించారని చారిత్రక ఆనవాళ్లు తెలుపుతున్నాయి. ఈ గుడి ఆ కాలపు జీవనవిధానాన్ని ప్రతిబింబిస్తుంది. అద్భుతమైన శిల్ప, చిత్ర కళారీతులతో ఉన్న ఈ దేవాలయం తమిళ సంస్కృతికి చిహ్నం. దీని గురించి తమిళ సాహిత్యంలో పురాతన కాలం నుంచి ప్రస్తావిస్తున్నారు.

స్థల పురాణం ..

మదురై పాలకుడు మలయధ్వజ పాండ్య చేసిన ఘోర తపస్సుకు మెచ్చి పార్వతి దేవి చిన్న పాప రూపంలో భూమ్మీదకు వచ్చింది. ఆమెను పెళ్లాడటానికి శివుడు సుందరేశ్వరుడుగా అవతరించాడు. అమ్మవారు పెరిగి పెద్దదై ఆ నగరాన్ని పాలించసాగింది. విష్ణుమూర్తి తన చెల్లి పెళ్లి చేయడానికి వైకుంఠం నుంచి బయలు దేరుతాడు. అయితే సమయానికి రాలేకపోతాడు. స్థానిక దేవుడు పవలాకనైవాల్ పెరుమాళ్ ఈ వివాహం జరిపిస్తాడు. ఈ వివాహాన్నే ప్రతి ఏటా 'చిత్తిరై తిరువళ'గా వేడుకగా నిర్వహిస్తున్నారు.

తెలుగు నాయక రాజులతో పునర్ నిర్మాణం

శైవ తత్వశాస్త్రానికి చెందిన తిరుజ్ఞాన సంబన్‌దార్ ఈ ఆలయం గురించి ఏడవ శతాబ్దంలో పేర్కొన్నాడు. అనంతం ఖిల్జీ సేనాని దురాక్రమణదారుడు మాలిక్ కఫూర్ దీన్ని కూల్చి వేయించినట్లు చెప్తారు. ఈ దాడిలో గుడికి సంబంధించిన ఆనవాళ్లన్నీ ధ్వంసమైపోయాయి. 16వ శతాబ్దంలో మదురై మొదటి నాయక రాజు విశ్వనాథనాయకుడు ఈ గుడి పునర్నిర్మాణానికి పూనుకున్నాడు. తరువాత తిరుమల నాయక రాజు దీని అభివృద్ధికి పెద్ద ఎత్తున ధన సహాయం చేశాడు.

గోపురాలే ప్రధాన ఆకర్షణ

ఈ ఆలయం నలుదిక్కులా నాలుగు ఎత్తైన రాజగోపురాలతో గంభీరంగా కనబడుతుంది. సుందరపాండ్యన్, పరాక్రమ పాండ్యన్‌లు 13,14 శతాబ్దాల్లో తూర్పు, పశ్చిమ గోపురాలను, 16వ శతాబ్దంలో శివ్వంది చెట్టియార్ దక్షిణ గోపురాన్ని కట్టించారని స్థల పురాణం. తూర్పు గోపురం సమీపంలో అష్టలక్ష్మి మండపం ఉంటుంది. ఇక్కడ మొత్తం 16 గోపురాలు ఉన్నాయి. గుడి సంప్రదాయం ప్రకారం మొదట మీనాక్షీ అమ్మవారిని దర్శించుకోవాలి. కానీ ఇక్కడికి రావాలంటే తూర్పు వైపున ఉన్న అష్టలక్ష్మి మంటపం ద్వారా ఆలయ ప్రవేశం చేయాలి. చూపరులను కట్టిపడేసే మరో అద్భుత నిర్మాణం స్వర్ణ కమల తటాకం. ఆలయ ప్రవేశ ద్వారంపై అమ్మవారి కల్యాణ ఘట్టాలు శిల్పాల రూపంలో చెక్కబడ్డాయి.

వేయిస్తంభాల మంటపం

ఈ మంటపాన్ని తిరునల్వేలిలోని పురాతన నెల్లయార్ దేవాలయం నమూనాలో నిర్మించారు. చెప్పుకోవడానికి వేయి స్తంభాలు అంటున్నా ఇక్కడ చెక్కినవి మొత్తం 985 మాత్రమే. దీన్ని భారతీయ పురావస్తుశాఖ వారు నిర్వహిస్తున్నారు. విశ్వనాథ నాయకుడి ప్రధాన మంత్రి అరియనాథ ముదలియార్ దీన్ని కట్టించారు. ప్రవేశ ద్వారానికి ఒక వైపు పంచ కల్యాణిపై కూర్చున్న ఈయన విగ్రహం దర్శనమిస్తుంది. ఈ మంటపానికి వెలుపల పశ్చిమాన ఉన్న స్తంభాలను తాకినప్పుడు ప్రతి స్తంభం ఒక ప్రత్యేక సంగీత స్వరాన్ని వినిపిస్తుంది. దీనికి దక్షిణాన ఉన్న కల్యాణ మంటపంలో ఏప్రిల్ నెలలో శివపార్వతుల కల్యాణం జరుగుతుంది.

పండుగలు..మీనాక్షి తిరుకల్యాణం ఈ ఆలయంలో జరిగే ముఖ్యమైన పండుగ. దీన్ని ఏటా ఏప్రిల్‌లో నిర్వహిస్తారు. రథోత్సవం, తెప్పోత్సవంతో పాటు పలు ఉత్సవాలు జరుపుతారు. అమ్మవారి కల్యాణం లాగే అవని మూలోత్సవం ఇక్కడ ప్రధానంగా నిర్వహించే పండుగ. పదిరోజుల పాటు జరిగే ఈ ఉత్సవాన్ని సుందరేశ్వరుడికి అంకితం చేశారు. ఆ వేడుక జరిగేటప్పుడు భక్తులకు ఆయన మహిమలను వర్ణిస్తారు. ఇక్కడ నవరాత్రి, శివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు.



ఎలా చేరుకోవచ్చు

తమిళనాడులోని మదురై నగరంలో ఆలయం ఉంది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల నుంచి మదురైకు రైలు సౌకర్యం ఉంది. చెన్నై నుంచి ఇక్కడికి ఏడు గంటల ప్రయాణం.

చెన్నై, మదురై మధ్య వైగై సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజూ నడుస్తుంది. మదురై విమానాశ్రయానికి చెన్నై, తిరుచ్చి, బెంగళూరు, కోయంబత్తూరు నుంచి రోజూ విమాన సర్వీసులు ఉన్నాయి. మదురైకు దేశంలోని ప్రధాన కేంద్రాల నుంచి రవాణా సౌకర్యాలు ఉన్నాయి.

# జాతీయ జెండా ఆవిష్కరణ వెనుక ఆసక్తికర అంశాలు



దేశాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసేందుకు ఎంతోమంది ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేశారు. వారందరినీ మువ్వెన్నెల జెండా ఒక్కతాటిపైకి తెచ్చింది. అలాంటి జెండా ఆవిష్కరణ వెనక ఎన్నో ఆసక్తికర అంశాలు ఉన్నాయి. మూడు రంగుల ఏర్పాటు నుంచి మధ్యలో అశోకుడి చక్రం ముద్రణ వరకు ఎన్నో విశేషాలు దాగి ఉన్నాయి. దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని ప్రతిబింబింపజేసే జెండాకు ప్రాణం పోసింది మన తెలుగువాడే. ఆయనే కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత భారత ప్రభుత్వం తొలిసారిగా 1947, నవంబర్ 21న త్రివర్ణ జెండాతో కూడిన పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో 100 ఏళ్ల కిందట రూపుదిద్దుకున్న మువ్వన్నెల జెండా పుట్టుక, ఆవిష్కరణ, పింగళి వెంకయ్య కృషిపై ప్రత్యేక కథనం.

ఇప్పటి జాతీయ పతాకానికి మాతృక పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకమే. స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో కోట్లాది మందిని ఏకతాటిపైకి తెచ్చిన ఈ జెండా 1921లో ప్రాణం పోసుకుంది. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ, ఇతర నాయకులు జాతీయ పతాకాలు రూపొందించినా.. అవి సామన్య ప్రజల్లో ఆదరణ పొందలేదు. కానీ, పింగళి రూపొందించిన ఈ పతాకమే జాతీయ ఉద్యమానికి దిక్సూచి అయ్యింది. నేటి భారత జాతికి హృదయ పతాకంగా నిలిచింది. ఒక జాతికి, ఆ జాతి నిర్వహించే ఉద్యమానికి పతాకం అవసరమన్న గొప్ప వాస్తవం తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్యకు 1906లోనే కలిగింది. దీనికి కారణం కోల్‌కతాలో 1906లో జరిగిన 22వ అఖిల భారత కాంగ్రెస్ మహాసభ, సభ ప్రారంభానికి ముందు బ్రిటిష్ వారి పతాకమైన యూనియన్ జాక్‌కు గౌరవ వందనం చేయాల్సి రావడం పింగళి వెంకయ్యను కలత పరిచింది. ఆ క్షణంలోనే మనకంటూ ప్రత్యేకంగా జాతీయ జెండా ఎందుకు ఉండకూడదనే ప్రశ్న ఆయన మనస్సులో మెదిలింది. ఆ సభలోనే ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వెంకయ్య ప్రతిభను గుర్తించిన పెద్దలు, ఆయన్ని కాంగ్రెస్ విషయ నిర్ణయ సమితి సభ్యుడిగా నియమించారు. ఆనాటి నుంచి జాతీయ జెండా ఎలా ఉండాలనే అంశాన్ని తన అభిమాన విషయంగా పెట్టుకొని దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుంచి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పనపై చర్చలు జరిపారు. జాతీయ జెండా ఆవశ్యకత వివరిస్తూ వెంకయ్య 1916లో 'భారత దేశానికి ఓ జాతీయ పతాకం' అనే ఓ ఆంగ్ల పుస్తకాన్ని సైతం రచించారు. మొదట 1916లో లఖ్‌నవూలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పింగళి వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. 1919లో జలంధర్‌కు చెందిన లాలా హన్స్ రాజ్ పతాకంపై రాట్నం చిహ్నముంటే బాగుంటుందని సూచించగా.. గాంధీజీ అంగీకరించారు. ఆ తర్వాత 1921 మార్చి 31న విజయవాడలో ప్రస్తుతమున్న బాపూ మ్యూజియం, నాడు విక్టోరియా మహల్‌లో గాంధీజీ అధ్యక్షతన కాంగ్రెస్ కమిటీ సమావేశాలు జరిగాయి. అప్పటికే గాంధీ, పింగళి వెంకయ్య జాతీయ పతాకం రూపకల్పనపై పలుమార్లు చర్చించారు. ఈ సమావేశంలో వెంకయ్యకు జాతీయ పతాక రూపకల్పన బాధ్యతను బాపూజీ అప్పగించారు. ఆయన మూడు గంటల వ్యవధిలోనే జెండా నమూనాను తయారు చేసి గాంధీకి అప్పగించారు. ఎరుపు, ఆకుపచ్చరంగులతో పాటు చరఖా రాట్నం చిహ్నం అందులో ఉంది. అయితే ఆ తర్వాత జరిగిన మరో సమావేశంలో జాతీయ పతాకంలో మార్పులపై గాంధీ సూచనలు చేశారు. ఈ క్రమంలోనే ఎరుపు, ఆకుపచ్చ తెలుపురంగుల మధ్యలో రాట్నం గుర్తుతో జెండాను తయారు చేశారు. 1931లో కరాచీలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో కొందరు సభ్యులు పతాకంలోని రంగులపై అభ్యంతరం తెలిపారు. నెహ్రూ, భోగరాజు పట్టాభి సీతారామయ్య, తారాసింగ్, దత్తాత్రేయ బాలకృష్ణతో కూడిన కమిటీ కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో ఉన్న పతాకంపై రాట్నం ఉండేలా వెంకయ్య రూపొందించిన జెండాలో మార్పులు చేసింది. ఈ మార్పులను కాంగ్రెస్ జాతీయ మహాసభ ఆమోదించింది.

చిరస్మరణీయుడు : దేశ సార్వభౌమత్వాన్ని ఇనుమడింపజేసే జెండాను రూపొందించిన వెంకయ్య కృష్ణా జిల్లా మొవ్వ మండలం భట్లపెనుమర్రులో 1876 ఆగస్టు 2న హనుమంతరాయుడు, వెంకటరత్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుంచి చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన వెంకయ్య.. దక్షిణాఫ్రికాలో మహాత్మాగాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దంపాటు నిలిచిందిఆయన చేతిలో ప్రాణం పోసుకున్న జెండా మాత్రం మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

## అవంతి విద్యాసంస్థలు వైస్ చైర్మన్ ముత్తంశెట్టి శివ నందిశ్ మరియు కనక శ్రావణిల

### వివాహ వార్శికోత్సవము సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు



**భీమునిపట్నం ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తనయుడు అవంతి విద్యాసంస్థలు వైస్ చైర్మన్ ముత్తంశెట్టి శివ నందిశ్ మరియు కనక శ్రావణి ల వివాహ వార్శికోత్సవము సందర్భంగా వివిధ ఆశ్రమ వాసులకు అనగా లిటిల్ హగ్స్, తాళ్లవలస, బాబా ఆశ్రమం, నేరెళ్లవలస, అమ్మఒడి, మధురవాడ నందు పలు సేవా కార్యక్రమాలను, నారాయణ సేవ ఆశ్రమ గోవులకు ఒక రోజు నారాయణసేవ అలాగే శ్రీ సాయి నాధునికి పూజలు, అభిషేకములను చేయించారు.

శివ నందీశ్ దంపతులకు శ్రీ సాయి నాధుని ఆశీస్సులతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని అన్ని విధముల శుభములు కలగాలని కోరుతూ స్వామీజీ మరియు ఆశ్రమ వాసులు దీవించారు

## ఆగస్టు 20న జరుగు బహిరంగ సభకు

# డ్రైవర్లు పెద్ద సంఖ్యలో తరలి రండి

### జి.వామనమూర్తి పిలుపు




**విశాఖపట్నం ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** ఆగస్టు 20న జరుగు బహిరంగ సభకు డ్రైవర్లు పెద్ద సంఖ్యలో తరలి రండి జి వామన మూర్తి పిలుపు డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తేదీ 17- 8- 2026 ఉదయం 10 గంటలకి ద్వారకా నగర్ బుద్దిన పార్క్ జంక్షన్ లో డ్రైవర్ల నిరసన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఆటో అండ్ మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో డీజీలు పెట్రోలు వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల తగ్గిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 12,000 గడిచిన ఒక హామీ అమలు చేయలేదని మండిపడ్డారు పెంచిన ధరల వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్తో కూడిన సంక్షేమ బోర్డు చేస్తామని జీవో నెంబర్ 21 31 రద్దు చేస్తామని వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇస్తాము ప్రమాద వ్యక్తిగత బీమా పాలసీ అమలు చేస్తామని హామీ 2000 గడిచిన చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణం అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీల వెంటనే అమలు చేయాలని ఆగస్టు 21 విశాఖలో జరుగు రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు 20-8-2026 లక్ష్మి వారం 9:30 కి జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద డ్రైవర్ పెద్ద సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు ఓలా ఉబర్ రాపిడో శ్రీ శక్తి పథకం వల్ల ఆదాయం కోల్పోయిన డ్రైవర్లకు ప్రభుత్వం నెలకి 10000 రూపాయలు జీవన భృతి ఇవ్వాలని 2026 వాహన మిత్ర వెంటనే విడుదల చేయాలని 2026 ఆగస్టు 20- 21 న విశాఖలో జరుగు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ 20- 8- 2026 లక్ష్మివారం ఉదయం 9:30 కి ఆర్టీసీ కాంప్లెక్స్ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరుగు బహిరంగ సభకు ఆటో మరియు వ్యానులు స్టాండ్లునుండి డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమములో స్టాండ్ అధ్యక్షులు యు శివాజీ రావి కృష్ణ కే రాజు ఏ నర్సింగ్ పి మహేష్ ఎం రాజు శ్రీనివాసరావు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు..

## పనులను పరిశీలించిన తితిదే అదనపు ఈవో



**తిరుమల, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు కొన సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం పుష్క రిణి వద్ద జరుగు తున్న పనులను తితిదే అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని అధికారు లకు సూచించారు. అదేవిధంగా పుష్కరిణి లోతు తెలి సేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు.

## కుమారుడి కోసం కన్నీటి నిరీక్షణ.. 48 గంటలు దాటినా దొరకని ఆచూకీ



**తణుకు ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** జిల్లాలోని ఇరగవరం మండలం అయితంపూడి లాకుల వద్ద ఆదివారం నరసాపురం కాలువలోకి కారు దూసుకెళ్లిన ఘటనలో గల్లంతైన యువకుడి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. అయిదుగురిలో నలుగురు యువకుల మృతదేహాలు ఆదివారం లభ్యం కాగా డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం మోరికి చెందిన చెరుకూరి రాజారామ్‌చరణ్ ఆచూకీ రెండు రోజులు అవుతున్నా ఇంకా దొరకలేదు. ఆదివారం రాత్రి వరకు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందంతో పాటు గజ ఈతగాళ్లు శ్రమించినా లాభం లేకపోయింది. యువకుడి ఆచూకీ కోసం రెండు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, పోలీసులు, అగ్నిమాపక అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. అయితంపూడి కారు ప్రమాదం జరిగిన చోట ఒక బృందం, లాకుల కింద నుంచి మరో బృందం, నరసాపురం కాలువకు ఉప కాలువలుగా ఉన్న చించినాడ తదితర చోట్ల రెండు బృందాలు వెతుకుతున్నాయి.

# పోర్ట్ కాలుష్యంపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**– విశాఖ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి**

**– పోర్ట్‌లో పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలి**

**– ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**అమరావతి, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** విశాఖపట్నం నగరాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న పోర్ట్ కాలుష్య సమస్యపై దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గళమెత్తారు. విశాఖ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోర్ట్ కాలుష్యాన్ని నియంత్రించేందుకు తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సుందరమైన, ఆహ్లాదకరమైన విశాఖ నగరం పోర్ట్ నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలు పోర్ట్ కార్య కలాపాల కారణంగా ఎక్కువగా ప్రభావితమవుతున్నాయని, ప్రజలు ఇళ్లలోనే కాకుండా రోడ్లపై కూడా దుమ్ము కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకు వచ్చారు. పోర్టులోని బెర్తులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించడం వల్ల పోర్ట్ యాజమాన్య పర్యవేక్షణ కొంత మేర తగ్గిందని, కొంతమంది ఆపరేటర్లు పర్యావరణ నియమాలను పూర్తిస్థాయిలో పాటించక పోవడం వల్ల కాలుష్య సమస్య మరింత తీవ్ర మవుతోందని పేర్కొన్నారు. సీ పోర్ట్ వంటి సంస్థలు కొన్ని నిబంధనలు పాటిస్తున్నప్పటికీ, మిగిలిన ఆపరేటర్లు కూడా తప్పనిసరిగా అన్ని పర్యావరణ ప్రమాణాలను పాటించేలా కఠిన పర్యవేక్షణ ఉండాలని కోరారు.

**బల్క్ కార్గో నిర్వహణలో నిబంధనలు తప్పనిసరి**

బల్క్ కార్గో, ముఖ్యంగా బాక్సైట్ వంటి ధూళి రేణువులు ఎక్కువగా వ్యాపించే సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్ సమయంలో తప్పనిసరిగా వాటర్ స్ప్రింక్లింగ్ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. స్టాక్స్‌ను పూర్తిగా తార్పాలిన్లతో కప్పి ఉంచాలని, రవాణా సమయంలో లారీలపై కార్గోను పూర్తిగా కప్పేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పోర్ట్ పరిధిలో స్టాక్ యార్డుల వద్ద, రోడ్లపై పేరుకుపోయే దుమ్మును నియంత్రించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని తెలిపారు. కేవలం నీటిని పిచికారీ చేయడం వల్ల దుమ్ము వాహనాల టైర్లకు అంటుకుని నగరంలోకి వ్యాపించే అవకాశం ఉందని, ప్రస్తుతం అందు బాటులో ఉన్న ఆధునిక డస్ట్ క్లీనింగ్ యంత్రాల సంఖ్యను పెంచాలని సూచించారు.

**గ్రీన్ బెల్ట్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అవసరం**

పోర్ట్ పరిసర ప్రాంతాల్లో గ్రీన్ బెల్ట్‌ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోరారు. గత కొంతకాలంగా గ్రీన్ బెల్ట్ అభివృద్ధిపై తగినంత దృష్టి లేదని, పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో అమలు చేస్తున్న అండర్‌గ్రౌండ్ స్టాక్ సిస్టమ్ వంటి ఆధునిక విధానాలను పరిశీలించి, సాధ్యమైన చోట విశాఖపట్నం పోర్టులో కూడా అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

**క్లోజ్డ్ గోడౌన్ల సంఖ్య పెంచాలి :** పోర్టులో ప్రస్తుతం ఏర్పాటు చేసిన క్లోజ్డ్ గోడౌన్లతో పాటు మరిన్ని గోడౌన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా సుమారు 10 వరకు క్లోజ్డ్ గోడౌన్లు ఏర్పాటు చేస్తే బల్క్ కార్గో వల్ల గాలిలోకి ధూళి వ్యాప్తి గణనీయంగా తగ్గుతుందని వివరించారు.

### నరసరావుపేటలో భారీ అగ్నిప్రమాదం..

### మూడు కార్లు దగ్ధం

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట): పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో మంగళవారం మధ్యా హ్నం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వినుకొండ రోడ్డులోని ఎన్ఎస్‌బీ కార్ డెకార్‌లో సిబ్బంది వెల్డింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో సిబ్బంది కార్ సర్వీసింగ్ సెంటర్ నుంచి బయటకు వచ్చేశారు. మూడు కార్లకు మంటలు వ్యాపించాయి. పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు అలుముకున్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఘటనలో సుమారు రూ.50 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక సిబ్బంది అంచనా వేస్తున్నారు.

# అక్టోబర్ 10, 11న విశాఖలో సాహిత్య సమ్మేళనం




**విశాఖపట్నం ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** తెలుగు సాహిత్యాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వర్ధమాన సాహితీవేత్తలకు వేదిక కల్పించే లక్ష్యంతో అక్టోబర్ 10, 11 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే 'సాహిత్య సమ్మేళనం--2026' పోస్టర్‌ను ఆదివారం విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో పలువురు సాహితీవేత్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ద్రవిడ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెఎస్.చలం, సాహిత్య ప్రస్థానం మేనేజర్ ఎంవిఎస్.శర్మ, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్స్ ఇన్‌ఛార్జి జివిఎస్.రాజేశ్వరరావు, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్, అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు, సీనియర్ జర్నలిస్ట్ నల్లి ధర్మారావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో రెండు రోజులపాటు ఈ సాహిత్య సమ్మేళనం జరగ నుందన్నారు. కథ, కవిత్వం, విమర్శ తదితర సాహిత్య ప్రక్రియలపై ప్రముఖ సాహితీ వేత్తల ప్రసంగించడంతో పాటు, సమకాలీన సాహిత్య ధోరణులు, సాహిత్యంలో వస్తోన్న మార్పులు, కొత్త తరం రచయితలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చలు జరగనున్నామని తెలిపారు. వర్ధమాన సాహితీ వేత్తలతో ఇష్టాగోష్ఠి, సాహిత్య చర్చలు, ప్రసం గాలు ఈ సమ్మేళనంలో ప్రధా నంగా ఉంటాయన్నారు యువ రచయితలు, కవులు తమ ఆలోచనలు, అను భవాలను పంచుకునేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుం దన్నారు. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల సాహిత్యా భిమానులు, రచయితలు, కవులు, విద్యార్థులు, వర్ధమాన సాహితీ వేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమ్మేళనాన్ని సాహితీ స్రవంతి, అల్లూరి సీతారామ రాజు విజ్ఞాన కేంద్రం సంయు క్తంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. పాల్గొన దలచిన వారు రిజిస్ట్రేషన్ రుసుము రూ.100 చెల్లించి నిర్వాహకుల వాట్సాప్ నెంబర్లకుగానీ, sahithisamme-lanam vizag@gmail. com కుగానీ వారి వివరాలు పంపించాలని కోరారు. వసతి, భోజన సదు పాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రముఖ కవులు పాయల మురళీకృష్ణ, జివిఎస్.జయపాల్ రావు, రచయిత ఈరదాసు తిరుపతిరాజు, సాహితీ స్రవంతి శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.ఫ్రాన్సిస్, ఉపాధ్యక్షులు కె.సంతోషం, పాత్రికేయులు డి.రవికుమార్, కోరాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం




**భీమునిపట్నం ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తగరపువలసలో కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీ వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, బోధనా మరియు బోధనేతర సిబ్బందితో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా, ఇతరులను కూడా వాటి దుష్ప్రభావాలపై చైతన్యపరచాలని ఆమె పిలుపునిచ్చారు.

"మాదక ద్రవ్య రహిత సమాజమే -- ఆరోగ్యవంతమైన భారతదేశానికి పునాది" అని పేర్కొంటూ, మాదక ద్రవ్య రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'సర్' ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావుండొద్దు: కలెక్టర్




**విజయనగరం, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా డెంకాడ మండల తహసీల్దార్ కార్యాలయం, పెదతాడివాడ సచివాలయాన్ని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం పరిధిలోని నాలుగు పోలింగ్ స్టేషన్ల పరిధిలో జారీ చేసిన నోటీసులకు సంబంధించి నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్‌కు హాజరైన వ్యక్తులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి అభ్యంతరాలు, వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించారు. నిబంధనల మేరకు హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించిన అనంతరం త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సర్ ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి



**విజయనగరం :** విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల్లో సెప్టెంబర్ 12న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగ్గ సివిల్, క్రిమినల్, మోటార్ వెహికల్ ఇన్సూరెన్స్ కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. బబితా కోరారు. విజయనగరం పూల్ బాగ్‌లో ఉన్న జిల్లా న్యాయస్థానంలో మంగళవారం న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ. కృష్ణ ప్రసాద్, మొదటి శ్రేణి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్ ఎస్. హెచ్ ఆర్ తేజ చక్రవర్తి, ప్రముఖ న్యాయవాదులు బెల్లాన రవి, నలితం రమేష్, న్యాయవాదులు, పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న రానున్న సందీప్ కిషన్ సిగ్మా




కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగమైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు మరియు ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ఖరారు కావడంతో, రాబోయే రోజుల్లో టీజర్, పాటలతో పాటు ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇకపోతే ఈ సినిమాలో అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ సినిమాలో 'మల్లెపూల పల్లకి బంగారు పల్లకి' అంటూ సాగే పాటలో రామ్ చరణ్ అయ్యప్ప మాలధారణలో కనిపిస్తారని.. కొన్ని పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీటిపై రామ్‌చరణ్ టీమ్ తాజాగా స్పందించింది. అవి రూమర్స్ అంటూ ఖండించింది. అసత్యాలను ప్రచారం చేయొద్దని విజ్ఞప్తి చేసింది.




## డిసి చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసలు



తమిళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న 'డీసీ' చిత్రంపై టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే రూ.85 కోట్ల వసూళ్లను సాధించి, రూ.100 కోట్ల క్లబ్ దిశగా దూసుకెళ్తున్న ఈ సినిమాపై ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. 'ఈ సినిమా ఒక అద్భుతమైన తమిళ క్లాసిక్ అని, సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా చూడాల్సిన చిత్రమని ఆయన కొనియాడారు. ఈ చిత్రాన్ని అర్థం చేసుకోగలిగే వారికి ఇది ఒక కవితలా ఉంటుందని' బన్నీ అభివర్ణించారు. ఇక దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ మేకింగ్ స్టైల్‌కు తాను ఫిదా అయ్యానని తెలుపుతూ, చిత్ర బృందం మొత్తానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ సినిమాకు ప్రాణం పోసిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పనితీరును అబ్సల్యూట్ మాస్టర్ బూస్టర్‌గా బన్నీ అభివర్ణించారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిందని ఆయన పేర్కొన్నారు. నటీనటుల విషయానికి వస్తే, వామికా గబ్బి నటన అద్భుతమని మెచ్చుకుంటూనే, ప్రధాన పాత్రలో హీరోగా నటించిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ నటనను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. తన మిత్రుడు లోకేష్ కనగరాజ్ తనకు ఎల్లప్పుడూ ఒక గొప్ప మద్దతుగా ఉంటారని అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు. విడుదలైన కొద్ది కాలంలోనే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతూ, సినీ వర్గాల్లో 'డీసీ' మూవీ హాట్ టాపిక్‌గా మారింది.

## ఇరుముడికి యూ/ఎ సర్టిఫికెట్
### రామ్‌చరణ్ గెస్ట్ రోల్ ప్రచారాలను ఖండించిన టీమ్




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది. గ్రామీణ వాతావరణం, సహజసిద్ధమైన లొకేషన్లు మరియు ఏజెన్సీ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వసిక తదితరులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

## సంక్రాంతి బరిలో మెగా 158 మూవీ




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం మెగా158 నుంచి సినీ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రాన్ని సంక్రాంతి 2027 కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అనుకున్న ప్లాన్ ప్రకారం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే దాదాపు 40 రోజుల చిత్రీకరణ విజయవంతంగా పూర్తయింది. సినిమాకు సంబంధించి ఫస్ట్ హాఫ్ ఎడిటింగ్ దాదాపు పూర్తయి లాక్ అయినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బ్జడెట్‌తో ఈ విజువల్ స్పెక్టాకిల్‌ను నిర్మిస్తోంది. మెగాస్టార్ పుట్టినరోజైన ఆగస్ట్ 22న సినిమా నుంచి అదిరిపోయే అఫీషియల్ అప్‌డేట్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. బాబీ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. మన శంకర వరప్రసాద్ గారు లాంటి బ్లాక్ బస్టర్, వాల్తేరు వీరయ్య లాంటి కాంబో కావడంతో ఈ సినిమా మీద కూడా ముందు నుంచి అందరి ఫోకస్ ఉంది. ఇప్పటికే సంక్రాంతికి అనిల్ రావిపూడి వెంకటేష్ కళ్యాణ్ రామ్ సినిమా. రవితేజ శ్రీవిష్ణు ఎంటర్‌టైనర్, శర్వానంద్- శ్రీనువైట్ల కాంబో చిత్రం, ప్రశాంత్ వర్మ 'మహాకాళి', సాయి దుర్గా తేజ్ సంబరాల ఏటిగట్టు సినిమాలు ఉండగా ఇప్పుడు మెగాస్టార్ సినిమా కూడా అదే సీజన్ మీద కన్నేయడంతో ఏం జరగనుంది అనేది చూడాలి.



# బిజినెస్ న్యూస్



## టాటా సన్స్ ఏజీఎం వాయిదా.. చరిత్రలో తొలిసారి




టాటా సన్స్ వార్షిక సర్వసభ్య సమావేశం అనుకున్నట్లుగానే వాయిదా పడింది. తగినంత కోరమ్ లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. టాటా గ్రూపు కంపెనీలకు హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ (ఘ్ను ంశీఅం) చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. మళ్లీ ఎప్పుడు ఏజీఎం నిర్వహించాలనే అంశంపై బోర్డు సభ్యులతో ఛైర్మన్ సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకోనున్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 18న బాంబే హౌస్‌లో నిర్వహించ తలపెట్టిన ఏజీఎంకు ఛైర్మన్ చంద్రశేఖరన్, కొందరు బోర్డు సభ్యులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. నోయల్ టాటా, మెహ్లీ మిస్త్రీ సహా మరికొందరు సైతం ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. అయితే, మహారాష్ట్ర ఛారిటీ కమిషనర్ విధించిన నిషేధం కారణంగా టాటా సన్స్‌లో కీలక వాటాదారు అయిన సర్ రతన్ టాటా ట్రస్ట్ (ఎస్‌ఆర్‌టీటీ) తన ప్రతినిధిని నామినేట్ చేయడానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో ట్రస్ట్ ప్రతినిధి గైర్హాజరీతో కోరమ్ లేకపోవడంతో ఏజీఎం వాయిదా పడింది. ఇదే విషయాన్ని మరో ట్రస్ట్ అయిన సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ ముందుగానే టాటా సన్స్‌కు తెలియజేసింది. దీంతో ఏజీఎం వాయిదా ముందుగా ఊహించినదే. వాస్తవానికి ఈ సమావేశంలో టాటా సన్స్‌కు ప్రస్తుత చంద్రశేఖరన్‌ను డైరెక్టర్‌గా రీనామినేట్ చేసే అంశం పరిశీలనతో పాటు, 2025-26 ఆర్థిక సంవత్సర స్టాండలోన్, ఏకీకృత ఖాతాలను పరిశీలించి, ఆమోదించాల్సి ఉంది. డివిడెండునూ ప్రకటించాల్సి ఉంది.

## వార్ ఎఫెక్ట్: పెరగనున్న కోల్గేట్ ధరలు




ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ కోల్గేట్- పామోలివ్ తన ఉత్పత్తుల ధరలను పెంచే యోచనలో ఉంది. రానున్న త్రైమాసికాల్లో ధరలు పెంచేందుకు సిద్ధమవుతోంది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ముడిసరుకుల వ్యయం పెరగడమే ఇందుకు కారణం. కంపెనీ లాభాల మార్జిన్లను కాపాడుకొనేందుకు ఈ ధరల పెంపు అనివార్యమైందని కంపెనీ పేర్కొన్నట్లుగా పలు అంతర్జాతీయ మీడియా కథనాలు తెలిపాయి. "గతేడాది జీఎస్‌టీ సవరణ వల్ల ఉత్పత్తుల బరువును పెంచాం. ప్రస్తుతం రూ.10, రూ.20 నుంచే కోల్గేట్ ఉత్పత్తులను విక్రయిస్తున్నాం. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థి తులతో ముడి సరుకుల సరఫరాపై ప్రభావం పడుతోంది. ఇప్పుడు ధరలు పెంచకపోతే భవిష్యత్తులో ద్రవ్యోల్బణ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది" అని కంపెనీ సీఈవో అండ్ ఎండీ ప్రభా నరసింహన్ తెలిపారు. అలాగే, కంపెనీ టూత్ బ్రష్, టూత్ పేస్ట్ రెండింటిలోనూ ప్రీమియం ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. మరోవైపు, కోల్గేట్-పామోలి వ్‌కు చెందిన పర్సనల్ కేర్ బ్రాండ్ పామోలివ్ మార్కెట్ పనితీరుపై ప్రభా నరసింహన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కంపెనీ ఉత్పత్తుల మార్కెట్‌ను మరింత బలోపేతం చేసుకునేందుకు బాంబే షేవింగ్ కంపెనీతో జట్టు కట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ కంపెనీ పతాంజలి, హేలియోన్ కంపెనీకి చెందిన సెన్సోడైన్, హిందూస్థాన్ యుని లీవర్‌కు చెందిన పెప్సోడెంట్ ఉత్పత్తులతో పోటీపడుతోంది.

## మన స్టాక్‌మార్కెట్‌ను కొల్లగొట్టిన జేన్‌స్ట్రీట్‌కు ఊహించని షాక్




'పొట్టోడిని పొడుగోడు కొడితే.. పొడుగోడిని పోచమ్మ కొట్టిందంట'.. సరిగ్గా ఈ సామెత అమెరి కాకు చెందిన ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ జేన్‌స్ట్రీట్‌కు సరిపో తుందేమో. భారత స్టాక్ మార్కెట్‌ను కొల్లగొట్టి దేశం లో నిషేధం ఎదుర్కొన్న ఈ సంస్థకు.. వాల్‌స్ట్రీట్‌లో తాజా గా గట్టి షాక్ తగిలింది. నేరు గా ఈ కంపెనీ నష్టపోన ప్పటికీ.. నమ్మి పెట్టుబడి పెట్టిన ఓ హెడ్జ్‌ఫండ్ భారీగా నష్టపోవడంతో జేన్‌స్ట్రీట్‌కూ భారీగానే నష్టం వాటిల్లింది. వక్రమార్గంలో భారత స్టాక్ మార్కెట్‌ను మోసం చేసిన ఈ సంస్థకు.. ఏడాది తిరగకముందే అంతకు రెండు, మూడింతలు నష్టపోవడం గమనార్హం. ఇంతకీ ఏం జరిగిందంటే? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడైన 24 ఏళ్ల లియోపోల్డ్ ఆస్చెన్‌బ్రెన్నర్ ఆస్చెన్‌బ్రెన్నర్ సిట్యువేషనల్ అవేర్‌నెస్ పేరిట హెడ్జ్ ఫండ్‌ను స్థాపించాడు. 19 ఏళ్లకే కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడైన ఈయన.. గతంలో ఎఫ్‌టీఎక్స్, ఓపెన్‌ఏఐలలో పనిచేశాడు. అయితే, సెమీకండక్టర్ షేర్లపై సిట్యువేషనల్ అవేర్‌నెస్ పెట్టిన పెట్టుబడులు బెడిసికొట్టడంతో ఈ సంస్థ తీవ్ర సంక్షోభంలో పడింది. దీంతో ఈ హెడ్జ్ ఫండ్‌లో పెట్టుబడులు కలిగిన జేన్‌స్ట్రీట్‌కూ భారీగా నష్టం వాటిల్లింది.

ఏం జరిగింది?

సిట్యువేషనల్ అవేర్‌నెస్ సంస్థ జూన్ నెలలో శాన్‌డిస్క్‌లో 5.7 బిలియన్ డాలర్లు, మైక్రాన్ టెక్నాలజీలో 5.6 బిలియన్ డాలర్లు చొప్పున పెట్టుబడులు పెట్టింది. జులైలో శాన్‌డిస్క్ షేర్లు 47 శాతం, మైక్రాన్ షేర్లు 29 శాతం మేర కుప్పకూలాయి. దీంతో కేవలం ఒక్క నెలలోనే పోర్ట్‌ఫోలియో విలువ దాదాపు 67 శాతం ఆవిరైంది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో దాదాపు 10 శాతం వాటా కలిగిన బ్లూమ్ ఎనర్జీ షేర్లు కూడా అదే నెలలో 31 శాతం పడిపోయాయి. టీఎస్ఎంసీ, నెబియస్ షేర్లలో పెట్టిన పెట్టుబడులు కూడా నష్టాలను మిగిల్చాయి. ఫలితంగా 45 బిలియన్లుగా ఉన్న ఫండ్ విలువ దాదాపు 10 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఈ పతనం కారణంగా వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ సంస్థ జేన్ స్ట్రీట్ దాదాపు 15 బిలియన్ డాలర్లు నష్టపోయినట్లు తెలిసింది. అంటే భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.1.25 లక్షల కోట్లకు పైమాటే.

ఇదీ జేన్ స్ట్రీట్ కథ

మన స్టాక్‌మార్కెట్‌లో చట్టవ్యతిరేక విధానాల ద్వారా, అక్రమంగా రూ.వేల కోట్లు ఆర్జించినట్లు తేలడంతో గతేడాది జులైలో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిషేధం విధించింది. స్టాక్‌మార్కెట్లో ఇండెక్స్ (ఆయా రంగాల సూచీ) ధరలను ప్రభావితం చేసి, మదుపరుల సొమ్మును ఈ సంస్థ కొల్లగొట్టింది. దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు సెబీ నిర్ధారించింది. కొన్నింట్లో వచ్చిన నష్టాలను మినహాయిస్తే నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించింది. దీంతో రూ.4,843 కోట్లు జరిమానాగా చెల్లించాలని సెబీ ఆదేశించింది. ఈ పరిణామం జరిగిన ఏడాది తర్వాత జేన్‌స్ట్రీట్‌కు తన పెట్టుబడుల రూపంలో భారీ మొత్తంలో నష్టం వాటిల్లడం కొసమెరుపు.

## యూట్యూబ్‌లో వ్యూస్ లెక్కించే విధానంలో కీలక మార్పు




గూగుల్‌కు చెందిన ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ వ్యూస్ లెక్కించే విధానంలో కీలక మార్పు తీసుకురాబోతోంది. వీడియో ప్రారంభమైన తొలి ఫ్రేమ్ నుంచే ఇకపై వీడియో వ్యూ కౌంట్ ప్రారంభవుతుంది. అన్ని ఫార్మాట్లకు వ్యూస్ లెక్కింపు విధానంలో ఏకరూపత ఉండాలన్న ఉద్దేశంతో ఈ మార్పు చేపడుతోంది. ఆగస్టు 24 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఈ విధానం అమల్లోకి రానుంది. యూట్యూబ్‌లో ప్రస్తుతం లాంగ్ ఫార్మాట్ వీడియోలను ఎవరైనా 30 సెకన్ల పాటు వీక్షిస్తేనే వ్యూగా లెక్కిస్తున్నారు. ఇకపై వీడియో ప్రారంభమైన తొలి ఫ్రేమ్ నుంచే వ్యూగా కౌంట్ చేస్తారు. యూట్యూబ్ షార్ట్స్‌లో ఈ విధానాన్ని యూట్యూబ్ ఇప్పటికే అమలు చేస్తోంది. కొత్తగా లాంగ్ ఫార్మాట్ వీడియోలకూ వర్తింపజేయనుంది. వీడియో ప్లే అయిన వెంటనే, లేదా ఎవరైనా లైవ్‌స్ట్రీమ్‌లోకి ప్రవేశిం చిన వెంటనే ఇకపై పబ్లిక్ వ్యూ నమోదవుతుంది. కేవలం వీడియో ప్లే అయిన తర్వాత చూసి వెళ్లిపోయిన వారిని, ఎక్కువ సమయం చూసిన వారిని వేర్వే రుగా చూపించేందుకు యూట్యూబ్ అనలిటిక్స్‌లో 'ఎంగేజ్డ్ వ్యూస్' ఆప్షన్‌ను ఉంటుంది. దీనిద్వారా నిజంగా తమ కంటెంట్‌ను ఎంతమంది చూస్తున్నారో క్రియేటర్లు తెలుసుకోగలుగుతారు. అయితే, ఈ మార్పు వల్ల ఆదాయం, మానిటైజేషన్‌పై ఎలాంటి ప్రభావం ఉండబో దని యూట్యూబ్ స్పష్టంచేసింది. యూట్యూబ్ పార్టనర్ ప్రోగ్రామ్‌ను అనుసరించే చెల్లింపులు కొనసాగుతాయని స్పష్టంచేసింది

. ఈ మార్పు వల్ల యూజర్లకు వచ్చే ప్రయోజనం ఏమీ లేనప్పటికీ.. క్రియేటర్లకు మాత్రం ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది.

# టెక్నాలజీ ఆధారిత తయారీ ప్లాట్‌ఫామ్ జెట్‌వర్క్, ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ. 2,600 కోట్లు సమీకరించేందుకు యూడీఆర్‌హెచ్‌పీని దాఖలు చేసింది.

**– పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసారం మరియు ఏఐ మౌలిక సదుపాయాల రంగాలలో వృద్ధి కారణంగా, 2026 ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 40.43% పెరిగి ?15,913 కోట్లకు చేరింది.**

**– 2024 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2026 ఆర్థిక సంవత్సరంలో తయారీ ఆర్డర్‌బుక్ రెట్టింపు అయి ?12,370 కోట్లకు చేరింది; 2026 ఆర్థిక సంవత్సరంలో తయారీ వ్యాపార ఆదాయంలో అంతర్జాతీయ మార్కెట్ల వాటా దాదాపు 30%గా ఉంది.**

**విశాఖపట్నం, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** భారతదేశంలో మరియు ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక మరియు వినియోగదారుల వస్తువుల కోసం సాంకేతికత ఆధారిత, తక్కువ ఆస్తులతో కూడిన తయారీ వేదిక అయిన జెట్‌వర్క్, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (రాజుదీ×)కి తన నవీకరించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (UDRHP)ను దాఖలు చేసింది. ఈ కంపెనీ, తన సొంత సాంకేతిక వెన్నెముక అయిన జెట్‌వర్క్ ూా ద్వారా ఏకీకృతం చేయబడిన "యూనివర్సల్ ఫ్యాక్టరీ"గా, థర్డ్-పార్టీ సరఫరాదారుల నెట్‌వర్క్ మరియు తన సొంత సౌకర్యాల నుండి తయారీ సామర్థ్యాన్ని సమీకరిస్తుంది. దీని వినియోగదారులు యుటిలిటీస్, పునరుత్పాదక ఇంధనం, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఏరోస్పేస్, స్పేస్ �' డిఫెన్స్, ఆయిల్ �' గ్యాస్ మరియు ఇండస్ట్రియల్ ఆటోమేషన్ రంగాలలో విస్తరించి ఉన్నారు. జెట్‌వర్క్ రెండు నివేదించదగిన వ్యాపార విభాగాలను నిర్వహిస్తుంది: ఒకటి మాన్యుఫ్యాక్చరింగ్ బిజినెస్, ఇది తన సరఫరాదారుల నెట్‌వర్క్ మరియు సొంత సౌకర్యాల ద్వారా పారిశ్రామిక మరియు వినియోగదారుల ఉత్పత్తులను తయారు చేయడానికి వినియోగదారులకు వీలు కల్పిస్తుంది; మరియు రెండవది ఎకోసిస్టమ్ బిజినెస్, దీనికి టెర్రా91 అని పేరు పెట్టారు, ఇది వినియోగదారుల కోసం పారిశ్రామిక వస్తువులను సమీకరించి, సరఫరా చేస్తుంది. ప్రధాన విభాగాలపై దృష్టి పెట్టడానికి చేసిన వ్యూహాత్మక పునర్వ్యవస్థీకరణలో భాగంగా, మూడవ విభాగమైన సివిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్టికల్‌ను FY26లో నిలిపివేశారు. ప్రతిపాదిత ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌లో, ఒక్కో షేరు ముఖ విలువ 1 చొప్పున గరిష్ఠంగా రూ. 2,600 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల తాజా జారీ మరియు విక్రయించే వాటాదారుల ద్వారా ఒక్కో షేరు ముఖ విలువ రూ.1 చొప్పున గరిష్ఠంగా 96,837,455 ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ఉంటాయి. జెట్‌వర్క్, వచ్చిన నికర ఆదాయాన్ని ప్రధానంగా అప్పులు తీర్చడానికి (కంపెనీలో రూ.1,250 కోట్లు మరియు అనుబంధ సంస్థలలో రూ.550 కోట్లు) ఉపయోగించాలని యోచిస్తోంది. మిగిలిన మొత్తాన్ని, గుర్తించని కొనుగోళ్ల ద్వారా అకర్బన వృద్ధికి మరియు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు కేటాయించనుంది. జెట్‌వర్క్ ఓఎస్, ఉత్పత్తి చక్రాలను వేగవంతం చేయడానికి ఒకే ఆర్డర్‌ను పలు కేంద్రాలలో సమన్వయం చేస్తుంది. ఇది కీలక నిర్ణయాలను స్వయంచాలకం చేస్తుంది మరియు తయారీ జీవనచక్రంలోని ప్రతి దశను ప్రామాణీకరించే, వికేంద్రీకృత తయారీకి మద్దతు ఇచ్చే సాంకేతికతతో మాన్యువల్ ప్రక్రియలను భర్తీ చేస్తుంది. మార్చి 31, 2026 నాటికి, జెట్‌వర్క్ యొక్క మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాట్‌ఫామ్ స్టార్టప్‌ల నుండి పెద్ద పారిశ్రామిక కంపెనీల వరకు విభిన్నమైన కస్టమర్ బేస్‌ను కలిగి ఉంది. ఇందులో సెన్సెక్స్‌లోని 8, నిఫ్టీ 50లోని 16, మరియు భారతదేశంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలలో 102 కంపెనీలు ఉన్నాయి. దీని కస్టమర్లలో సిమెన్స్ గేమ్సా, ఏసర్ ఇండియా, నెక్స్ట్‌పవర్, సీజీ పవర్, ఎన్‌టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ, ఎల్‌డటి ఎంహెచ్ఐ పవర్ బాయిలర్, డీఆర్‌డీఓ, నాల్కో, ఐఓసీఎల్, మోర్టెన్‌సన్, నార్డెక్స్ యాక్సియోనా, భారత వైమానిక దళం మరియు నుమాలిగఢ్ రిఫైనరీ లిమిటెడ్ వంటివి ఉన్నాయి.

# క్రోమా యొక్క కొత్త ప్రచారం 'ఘర్ బంతా హై క్రోమా సే'

## ఇళ్లను గృహాలుగా మార్చే అందమైన క్షణాలను వేడుకగా జరుపుకుంటుంది

**విశాఖపట్నం, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** టాటా గ్రూప్‌కు చెందిన, భారతదేశపు విశ్వసనీయ ఓమ్ని-ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ అయిన క్రోమా, భారతీయ కుటుంబాలతో తనకున్న గాఢమైన అనుబంధాన్ని, అలాగే ఒక ఇంటిని గృహంగా మార్చే సంబంధాలు, సంభాషణలు మరియు జ్ఞాపకాలను వేడుకగా జరుపుకుంటూ 'ఘర్ బంతా హై క్రోమా సే' ప్రచారాన్ని ప్రారంభించింది. ఆధునిక భారతీయ గృహం వేగంగా పరిణామం చెందుతోంది. గృహోపకరణాలు మరియు ఎలక్ట్రానిక్స్ ఇకపై కేవలం ఆకాంక్షించే విలాస వస్తువులు కావు; అవి జీవనశైలి, సౌకర్యం మరియు సౌలభ్యాన్ని తీర్చిదిద్దే అత్యవసర జీవనాధారాలుగా మారాయి. ఈ పరివర్తన నేపథ్యంలో, ఈ ప్రచారం క్రోమా పాత్రను కేవలం ఒక లావాదేవీల రిటైలర్‌గా మాత్రమే కాకుండా, జీవితంలోని కీలక ఘట్టాలలో కుటుంబాలకు మార్గనిర్దేశం చేసే ఒక విశ్వసనీయ సలహాదారుగా కూడా హైలైట్ చేస్తుంది. "మా 20 ఏళ్ల ప్రయాణంలో, లక్షలాది భారతీయ గృహాలలోకి ప్రవేశించి, సాంకేతికత రోజువారీ కుటుంబ జీవితంలో ఎలా భాగమైందో ప్రత్యక్షంగా చూసే అదృష్టాన్ని క్రోమా పొందింది," అని క్రోమా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అమిత్ అగర్వాల్ అన్నారు. "ప్రతి మొదటి ఇల్లు, ప్రతి వేడుక, మరియు ప్రతి కుటుంబ భోజనం ఒక కథను చెబుతుంది. క్రోమాలో, మా వినియోగదారుల కోసం ఎలక్ట్రానిక్స్ యాజమాన్యాన్ని సులభతరం చేయడమే మా లక్ష్యం, ఇది మేము చేసే ప్రతి పనికి కేంద్రంగా ఉంది. వారి అవసరాలకు ఉత్తమంగా సరిపోయే సరికొత్త, జీవితాన్ని మెరుగుపరిచే సాంకేతికతను వారికి అందించడం ద్వారా మా వినియోగదారుల ముఖాలపై ఆనందాన్ని, చిరునవ్వులను తీసుకురావడమే మా ధ్యేయంగా ఉంది. ఈ కథలకు మరియు సౌకర్యం, అనుబంధం, మరియు శాశ్వతమైన జ్ఞాపకాలతో నిండిన గృహాలను సృష్టించడంలో వినియోగదారులకు సహాయపడటానికి మేము పోషిస్తున్న ప్రత్యేక పాత్రకు 'ఘర్ బంతా హై క్రోమా సే' మా నివాళి." వినియోగదారులు కలలు కనే గృహాలను నిర్మించుకోవడంలో సహాయపడే విశ్వసనీయ భాగస్వామిగా క్రోమా స్థానాన్ని బలోపేతం చేయడానికి ఈ ప్రచారం ఒక నూతన వాగ్దానం. ప్రత్యేక ఆఫర్లు మరియు క్యూరేటెడ్ ప్యాకేజీలతో, 'ఘర్ బంతా హై క్రోమా సే' వినియోగదారులు తమ గృహాలను మరింత మెరుగ్గా ఊహించుకోవడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, ఈ ప్రచారంలో భాగంగా ఒక యువ జంట ప్రయాణాన్ని చూపించే మూడు హృద్యమైన డిజిటల్ చిత్రాలు కూడా ఉన్నాయి. రోజువారీ గృహోపకరణాల ఎంపికలు జీవితంలోని అత్యంత ముఖ్యమైన ఘట్టాలకు ఎలా నేపథ్యంగా నిలుస్తాయో ఈ చిత్రాలు




అద్భుతంగా చిత్రీకరిస్తాయి. అదనంగా, ఎంపిక చేసిన కొన్ని క్రోమా స్టోర్‌లు, వాషింగ్ మెషీన్ల స్ఫూర్తితో రూపొందించిన భారీ ఇన్‌స్టాలేషన్‌లుగా రూపాంతరం చెందుతాయి. ఇవి అత్యంత ప్రభావవంతమైన రిటైల్ కేంద్రాలుగా మారి, ప్రచారానికి జీవం పోసి, ఎక్కువ మందిని ఆకర్షించి, బ్రాండ్ గుర్తింపును బలోపేతం చేస్తాయి.

డిజిటల్, OTT మరియు సోషల్ మీడియాలో గణనీయమైన ప్రాబల్యంతో పాటు, క్షేత్రస్థాయి యాక్టివేషన్లతో కూడిన ఈ సమీకృత ప్రచారం, దేశవ్యాప్తంగా వినియోగదారులతో మరింత లోతైన భావోద్వేగ బంధాన్ని ఏర్పరచడానికి రూపొందించబడిన వీడియో-ఆధారిత కథనంలో క్రోమా చేసిన అత్యంత ముఖ్యమైన పెట్టుబడిగా నిలుస్తుంది.

# కియా ఇండియా అహ్మదాబాద్‌లో కొత్త డీలర్ ట్రైనింగ్ అకాడమీని ప్రారంభించింది

## – దేశవ్యాప్తంగా రెండో శిక్షణా కేంద్రం

**– అహ్మదాబాద్‌లోని సూపర్‌నోవా కియా వద్ద కొత్త డీలర్ ట్రైనింగ్ అకాడమీ ప్రారంభం; డీలర్ సిబ్బంది నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంపొందించి, కస్టమర్ అనుభవాన్ని మరింత మెరుగుపరచడమే లక్ష్యం.**

**– ఈ అకాడమీలో ప్రతి నెల సుమారు 250 మంది సిబ్బందికి శిక్షణ అందించే సామర్థ్యం ఉంది.**

**– కొచ్చి తర్వాత భారతదేశంలో రెండో డీలర్ ట్రైనింగ్ అకాడమీ; రెండు కేంద్రాల కలిపిన శిక్షణా సామర్థ్యం నెలకు సుమారు 500 మంది.**




**విజయవాడ, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** దేశంలోని ప్రముఖ మాస్-ప్రీమియం కార్ల తయారీ సంస్థలలో ఒకటైన కియా ఇండియా, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సూపర్‌నోవా కియా ప్రాంగణంలో తన కొత్త డీలర్ ట్రైనింగ్ అకాడమీని ప్రారంభించింది. నెలకు సుమారు 250 మంది సిబ్బందికి శిక్షణ అందించే సామర్థ్యంతో ఈ అకాడమీ, సేల్స్ మరియు సర్వీస్ విభాగాల్లో నైపుణ్యం కలిగిన, పరిజ్ఞానం ఉన్న డీలర్ బృందాలను అభివృద్ధి చేయాలన్న కియా ఇండియా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ అకాడమీ ద్వారా గ్రూప్ డీలర్‌షిప్‌లలోని సేల్స్ మరియు సర్వీస్ బృందాల కోసం డీలర్ ఆధ్వర్యంలో లెవల్-1 శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. స్థానిక స్థాయిలో శిక్షణా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా, కొత్త సిబ్బందికి వేగవంతమైన శిక్షణ, ఇప్పటికే పనిచేస్తున్న సిబ్బందికి నిరంతర నైపుణ్యాభివృద్ధి, అలాగే కేంద్రీకృత శిక్షణపై ఆధారపడే అవసరం తగ్గుతుంది. దీంతో ఉద్యోగ బాధ్యతలకు అనుగుణమైన లోతైన నైపుణ్యం పెరగడంతో పాటు, డీలర్‌షిప్ స్థాయిలో ఉద్యోగుల స్థిరత్వం కూడా మెరుగుపడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులకు స్పష్టమైన కమ్యూనికేషన్, వేగవంతమైన సేవల అందుబాటు, అన్ని ప్రాంతాల్లో ఒకే విధమైన సేవా ప్రమాణాలు, అలాగే మరింత సులభమైన మరియు మెరుగైన వాహన యాజమాన్య అనుభవం లభిస్తుంది. ప్రస్తుత మరియు భవిష్యత్ వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ అకాడమీ, సాంకేతిక నైపుణ్యాలు, ప్రవర్తనా నైపుణ్యాలు మరియు అత్యుత్తమ సేవా నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. దీని ద్వారా కియా యొక్క విస్తరిస్తున్న వినియోగదారుల వర్గానికి ప్రతి సేవా కేంద్రంలోనూ విశ్వసనీయమైన, పారదర్శకమైన మరియు అత్యున్నత ప్రమాణాల సేవలు అందించబడతాయి. ఈ అహ్మదాబాద్ అకాడమీ, ఈ ఏడాది ప్రారంభంలో కొచ్చిలోని ఇంచియాన్ కియా వద్ద ప్రారంభించిన కియా ఇండియా తొలి డీలర్ ట్రైనింగ్ అకాడమీ విజయాన్ని కొనసాగిస్తూ, సంస్థ యొక్క డీలర్ నెట్‌వర్క్‌కు మరింత సమీపంలో నిర్మాణాత్మక శిక్షణ అందించాలనే లక్ష్యాన్ని బలపరుస్తుంది. ప్రస్తుతం కియా ఇండియాకు రెండు డీలర్ ట్రైనింగ్ అకాడమీలు ఉండగా, ఇవి కలిపి ప్రతి నెల సుమారు 500 మంది సిబ్బందికి శిక్షణ అందించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. దీని ద్వారా నైపుణ్యం కలిగిన డీలర్ బృందాలను తీర్చిదిద్దడం మరియు దేశవ్యాప్తంగా సేల్స్, సర్వీస్ నెట్‌వర్క్ అంతటా ఒకే విధమైన కస్టమర్ అనుభవాన్ని అందించడం పట్ల సంస్థ తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.

# అనకాపల్లి జిల్లా పోలీసులకు 25 బాడీ వార్న్ కెమెరాలు అందజేసిన Eisai ఫార్మా



**అనకాపల్లి ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీసు శాఖకు పరవాడలోని Eisai ఫార్మాస్యూటికల్స్ సంస్థ 25 బాడీ వార్న్ కెమెరాలను సీఎస్ఆర్ (CSR) నిధుల ద్వారా విరాళంగా అందజేసింది. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ.. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు, పోలీసు విధి నిర్వహణకు ఆధునిక సాంకేతికతకు ఈ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సహకారం అందించిన జుఆయిఆ ఫార్మా ప్రతినిధులు గిరీష్ దీక్షిత్ (సైట్ హెడ్), ఆనంద్ గాల్ఫాడే (అడ్మినిస్ట్రేషన్ హెడ్), మదన్ మోహన్ లకు ఎస్పీ అభినందనలు తెలిపారు.

# పోరాటాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం

**– చట్టాల సవరణకు త్వరలో జాతీయ సదస్సు**
**– కూటమి ప్రభుత్వ హయాంలోనే ఇళ్ల స్థలాలు..పెన్షన్ సదుపాయం సాధిస్తాం**
**– జిల్లా మహాసభకు భారీగా తరలివచ్చిన పాత్రికేయులు**
**– ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు**




**శ్రీకాకుళం, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు లు అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు సాధించేందుకు సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. మంగళవారం శ్రీకాకుళం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా మహాసభకు ముఖ్య అతిథులు గా పాల్గొన్న వీరు మాట్లాడుతూ. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న పాత్రికేయుల సంక్షేమంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు సమాచారాన్ని స్వేచ్ఛగా సేకరించి ప్రజలకు అందించేందుకు అనుకూలంగా ఉన్న చట్టాలను మరింత పటిష్టంగా సవరించాలని వారు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడంతో పాటు, వారికి మెరుగైన భద్రత, సామాజిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ తదితర సంక్షేమ ప్రయోజనాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు జర్నలిస్టు సంఘాలు ఐక్యంగా పోరాడుతాయని స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలపై చర్చించేందుకు త్వరలో జాతీయస్థాయి సదస్సును నిర్వహించ నున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం ఫెడరేషన్ నిరంతరం తమ వంతు ప్రయత్నాలు చేస్తుందని స్పష్టం చేశారు.. పోరాటాల ద్వారానే జర్న లిస్టుల హక్కులు, సంక్షేమాన్ని సాధించగలమని వీరు పేర్కొన్నారు. ఈ సభకు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వేణు గోపాల్ అధ్యక్షత వహించగా ఫెడరేషన్ కార్యదర్శి లక్ష్మణరావు .. సీనియర్ పాత్రి కేయులు ఈశ్వరరావు ..సత్తార్ భాస్కర్ రావు . డాక్టర్ ప్రసాద్ రావు చంద్రశేఖర్, ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి నారాయణ, జి శ్రీనివాసరావు, ఏపీ బ్రాడ్ కాస్ట్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్.. కార్యవర్గ ప్రతినిధులు హరి ఫెడరేషన్ ఉపాధ్యక్షులు నగేష్ బాబు, హరనాథ్ తో పాటు భారీగా జర్నలిస్టులు పాల్గొన్నారు

# జీవో నెం. 3పై ఇచ్చిన హామీని అమలు చేయాలి

## ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు

**శ్రీకాకుళం, ఆగస్టు 18 నేటి మనదేశమ్ :** గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలకు ఉద్యోగాల్లో రక్షణ కల్పించే జీవో నంబర్ 3పై సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వైయస్ ఆర్‌సీపీ ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు డిమాండ్ చేశారు. ఏపీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అరకు పర్యటన సందర్భంగా చంద్రబాబు నాయుడు జీవో నంబర్ 3ను కొనసాగిస్తామని, గిరిజన ప్రాంతాల్లోని ఉపాధ్యాయ ఉద్యోగాలను ఆదివాసీలకే కల్పిస్తామని స్పష్టంగా హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతున్నా ఇచ్చిన హామీని అమలు చేయడానికి ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో ఏడాది కాలంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. "న్యాయ నిపుణులతో, గిరిజన సంఘాలతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పడం తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి, సమావేశం నిర్వహించి, ప్రత్యామ్నాయ మార్గంపై కనీసం ఒక తీర్మానం కూడా చేయలేకపోయారు" అని రవిబాబు ప్రశ్నించారు. జీవో నంబర్ 3కు ప్రత్యామ్నాయంగా గిరిజనులకు 100 శాతం ఉద్యోగ రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్‌లోని నిబంధనలను, అవసరమైతే ఆర్టికల్ 371-ఐను సవరించే అంశాన్ని పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతాల్లోని ఉద్యోగాలను స్థానిక ఆదివాసీ యువతకు అందించే విధంగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్న ఆయన, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఇటీవలి డీఎస్సీ ప్రక్రియలో గిరిజన ప్రాంతాల అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, కేవలం ఆరు శాతం రిజర్వేషన్‌తో పరిమిత సంఖ్యలోనే ఉద్యోగాలు లభించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, గిరిజన ప్రాంతాల్లోని ఆదివాసీ యువతకు 100 శాతం ఉద్యోగ రక్షణ కల్పించేలా తక్షణ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులు, ప్రయోజనాల కోసం అవసరమైతే ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం వెంటనే కళ్లు తెరిచి ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు హెచ్చరించారు.

# నగరంలో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్

- ప్రతి వారం ఒక వార్డులో కాలనీలు, అంతర్గత వీధుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాచరణ.
- వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే భారీ జరిమానాలు.
- పారిశుద్ధ్య సేవలకు ఎటువంటి యూజర్ ఛార్జీలు లేవు... ప్రజలు గమనించి సహకరించాలి.
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.





**విశాఖపట్నం, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :** నగరంలో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లను (GVPs) గుర్తించి పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్, తూర్పు జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఇతర అధికారులతో కలిసి తూర్పు జోన్ 21వ వార్డు పరిధిలోని వెంకటాద్రి వంటిల్లు వెనుక ప్రాంతంలో పారిశుద్ధ్య పరిస్థితులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇంటింటి వ్యర్థాల సేకరణ, పారిశుద్ధ్య సేవలకు జీవీఎంసీ ప్రజల నుంచి ఎటువంటి యూజర్ ఛార్జీలు వసూలు చేయడం లేదనే విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు, జీవీఎంసీ యంత్రాంగం నగర పరిశుభ్రత కోసం నిరంతరం పనిచేస్తూ నిత్యం ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నందున ప్రజలు కూడా బాధ్యతతో సహకరించాలని కోరారు. ప్రతి ఇంటి నుంచి వ్యర్థాలను సేకరించేందుకు జీవీఎంసీ వాహనాలు నిత్యం వస్తున్నందున తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా అందించాలని, రోడ్లు, కాలు వలు, ఖాళీ ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్త వేయరాదని స్థానికులకు అవగాహన కల్పిం చారు. జీవీఎంసీ వాహనాలకు వ్యర్థాలను అందించకుండా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారిపై భారీ జరిమానాలు విధించాల్సి వస్తుందని హెచ్చరించారు. పరిశీలన సందర్భంగా బహిరంగంగా వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించారు. నగరంలోని 98 వార్డుల్లో ప్రతి వారం ఒక వార్డును ఎంపిక చేసి, ప్రధాన రహ దారులకే పరిమితం కాకుండా అంతర్గత వీధులు, కాలనీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. GVP లను గుర్తించి తొలగించడం, కాలువలు, వీధులను పరిశుభ్రంగా ఉంచడం, ఇంటింటి చెత్త సేకరణను పటిష్టం చేయడం, తిరిగి చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టడం ద్వారా పారిశుద్ధ్య పనితీరును మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్‌ను ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరు, వ్యర్థాల సేకరణ వాహనాల పనితీరు, ఇంటింటి చెత్త సేకరణను అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షించాలని కమిషనర్ స్పష్టం చేశారు. పరిశుభ్రమైన విశాఖ నగర నిర్మాణం జీవీఎంసీతో పాటు ప్రతి పౌరుడి బాధ్యతని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ జీవీఎంసీకి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో జీవీఎంసీ సహాయ వైద్యాధికారి ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రమీల, శానిటరీ సూపర్‌వైజర్ సత్య నారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవింద్, వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణపై విద్యార్థినులకు అవగాహన



**విశాఖపట్నం, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ వేటుకూరి ఏవీఎస్ఎస్ఎన్ రాజు, విశాఖపట్నం పర్యటనలో భాగంగా మధుర వాడలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాల (బాలికలు), సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్‌పర్సన్, సభ్యులు విద్యార్థినులతో సమావేశమై బాలల హక్కుల ప్రాముఖ్యత, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, బాలల హక్కులను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరి బాధ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల, కళాశాల ప్రాంగణాన్ని సందర్శించి విద్యార్థినులకు కల్పిస్తున్న వసతులు, మౌలిక సదుపాయాలు, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు విద్యార్థినులకు బేటీ బచావో – బేటీ పడావో, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, బాల్య వివాహాల నిషేధ చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికల రక్షణ, విద్య, హక్కుల పరిరక్షణకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలను నిరోధిం చడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం సమిష్టిగా బాధ్యత వహించాలని తెలిపారు. విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైనప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి (జఔజ) ఛైర్మన్ హరి వెంకట రమణ, జిల్లా మహిళా మరియు శిషు సంక్షేమ శాఖ అధికారిణి సంతోషి కుమారి, జిల్లా బాలల సంరక్షణ అధికారి (ఐజూూ) కె. హరి కృష్ణ, డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల జిల్లా కోఆర్డినేటర్ నూక రామ కృష్ణ, ప్రిన్సిపాల్ వి. రత్నవల్లి, జఔజ సభ్యులు డా. ఉదయ్ కుమార్ దిగుమర్తి, సామ్ కుమార్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల నిర్మాణానికి పారిశ్రామిక తోడ్పాటు

## ఇందిరమ్మ ఇళ్లకు రూ.230 కే సిమెంట్ బస్తా

## సామాజిక బాధ్యతను ప్రశంసించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమలు భాగస్వాములు కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ ధరల తగ్గింపుపై ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం, సామాజిక భద్రత, ఆత్మగౌరవాన్ని కల్పించే మహాయజ్ఞమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ మినహా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే గణనీయ సంఖ్యలో 85 శాతం ఇళ్ల శ్లాబులు పూర్తయ్యాయని, మిగిలిన 15 శాతం ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రెండో విడతలో నియోజకవర్గానికి రెండు వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశాం. అలాగే క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ కు శ్రీకారం చుట్టాం. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా 100 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టడం లేదని, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఎంతటి ఆర్థిక భారం పడినా పేదల ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రతి లబ్ధిదారుడికి నిర్మాణ పురోగతికి అనుగుణంగా విడతల వారీగా ప్రతి సోమవారం పారదర్శకంగా నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించే వరకు ప్రభుత్వం తన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ బృహత్తరమైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు కూడా భాగ స్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన సిమెంట్‌ను తక్కువ ధరకే అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు కలిసి పనిచేస్తే తెలంగాణలో గుడిసెలు లేని రాష్ట్రం లక్ష్యాన్ని త్వరితగతిన సాధించవచ్చని తెలిపారు.

# బ్రిక్స్ దేశాల క్రీడా మంత్రుల పర్యటన ప్రదేశాలలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టరు అభిషిక్త్ కిషోర్





**విశాఖపట్నం, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :** బ్రిక్స్ దేశాల క్రీడా మంత్రుల సమావేశం-2026 (క్రీడా కార్యవర్గ సమావేశం మరియు క్రీడా మంత్రుల సమావేశం) నకు విచ్చేసే మంత్రులు , డెలిగేట్స్ నగరంలో పర్యటించబోయే ప్రదేశాలు, అక్కడ చేయవలసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టరు అభిషిక్త్ కిషోర్ మంగళవారం ఉదయం పరిశీలించి అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీచేసారు. హై టీ ఏర్పాటు చేస్తున్న రుషికొండ బీచ్ పరిశరాలను పరిశీలించి అక్కడ కావలసిన ఏర్పాట్ల గూర్చి అధికారులతో చర్చించారు. పరిస రాలను శుభ్రం చేయాలని, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విదేశీ అతిథులకు ఎటువంటి లోటుపాట్లురాకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. బీచ్ పరిసరాలను బ్లూఫ్లాగ్ బీచ్ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని, నిర్వహణ చేయాలని తెలిపారు. అనంతరం తొట్లకొండ బౌద్ధారామాన్ని పరిశీలించి అక్కడ ఏర్పాట్ల గూర్చి తెలియజేస్తూ స్వాగత ద్వారం, బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. అతిథులకు స్థానిక గైడ్ ద్వారా ముందుగానే ఈ ప్రాంత విశిష్టతను తెలియజేయాలని, పర్యటన అనంతరం ఫోటోసెషను ఏర్పాటు చేయా లన్నారు. తరువాత తొట్లకొండ వ్యూపాయింటు వద్దకూడా ఫోటోసెషను ఏర్పాటుచేయాలని తెలిపారు. 22వ తేదిన తొట్లకొండ బౌద్ధారామం వద్దకు సందర్శకులను అనుమతించవద్దని, ముందుగానే తెలియజేస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని, పత్రికా ప్రకటన జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. కంబాలకొండ వన్యప్రాణుల అభయారణ్యం సందర్శించి అక్కడ గల సందర్శన స్థలాలు, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ విశాఖ మ్యూజి యం, ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం తదితర ప్రదేశాలను పర్యటనలో చేర్చే అవకాశాలను పరిశీలించి తుది పర్యటన రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో...

భీమునిపట్నం రెవిన్యూడివిజినల్ అధికారి సంగీత్ మాథుర్, సెట్విస్ సిఇఒ రమ్య, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి గాలియట్, జిల్లా టూరిజం అధికారి జె. మాధవి, విఎంఆర్డిఎ, జివిఎంసి, ఎపిటిడిసి అదికారుల పాల్గొన్నారు.

# గీతంలో రసాయన, జీవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ప్రారంభం






**సాగర్‌నగర్, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం (డి.ఎస్.టి) అందించిన “పర్స్”(ప్రమోషన్ ఆఫ్ యూనివర్సిటీ రీసెర్చి అండ్ సైంటిఫిక్ ఎక్సలెన్స్- పియుఆర్ఎస్ఇ) పథకం ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ప్రమాదకర రసాయన మరియు జీవ వ్యర్థాల నిర్వహన కేంద్రాన్ని మంగళవారం గీతం స్కూల్ ఆఫ్ డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ పారం భించారు. విశ్వవిద్యాలయ వ్యాప్తంగా వివిధ ల్యాబ్‌లు, పరిశోధనల నుంచి వెలువడే ఉపయోగించిన యాసిడ్‌లు, ప్రమాదకర కర్బన ద్రావకాలు, జీవ వ్యర్థాలను సురక్షితంగా నిల్వ చేయడానికి, నిర్వహించడానికి ఈ కేంద్రం తోడ్పడుతుంది. ఈ సందర్భంగా సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ మాట్లాడుతూ ప్రయోగశాలు, పరిశోధనల ద్వారా వెలువడే ప్రమాదకర రసాయన, జీవ వ్యర్థాలను సురక్షితంగా మరియు బాధ్యాతాయుతంగా నిర్వ హించడం ఎంతో కీలకమని, సురక్షితమైన మరియు స్థిరమైన పరిశోధనా వాతావరణాన్ని ప్రోత్స హించడంలో ఈ కేంద్రం ముఖ్యపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం పరిశోధన మరియు అభివృద్ధి విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ యు.ఎ.రామ గోపాల్, డిఎస్‌టి-పర్స కోఆర్డి నేటర్ ప్రొఫెసర్ రవికుమార్ గురజాడ, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ వేణుగోపాల్, రీసెర్చి డవలప్‌మెంట్ డిప్యూటీ డిప్యూటీ డైరక్టర్లు డాక్టర్ పి.షణ్ముక ఆనంద్, డాక్టర్ టి.మంజునాథ్, గీతం అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 6,7,8 వార్డుల పరిధిలో

# తాగునీటి సరఫరాకు అంతరాయం

### – జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్

**విశాఖపట్నం, ఆగస్ట్ 18 (నేటి మనదేశమ్) :**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మధురవాడ జోన్ పరిధిలోని 6,7,8 వార్డులలో పలు ప్రాంతాలకు ఆగస్టు 20, 2026 (గురువారం) తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా మెయింటెనెన్స్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవీఎంసీ మధురవాడ జోన్లో త్రాగు నీటిని సరఫరా చేసే గోస్తని నది జలాలను పంపింగు చేయు 700 యం.యం. వ్యాసార్థము కలిగిన ప్రధాన పైపులైన్ మధురవాడ పాత పెప్సీ కంపెనీ వద్ద మరమ్మత్తులకు గురైనందున దానిని మరమ్మతులు చేయుటకు గోస్తని హెడ్ వాటర్ వర్క్స్ వద్ద 370 ్గూ మోటార్ ద్వారా త్రాగు నీటిని పంపు చేయడం ఆపివేయడం జరిగిందని, కావున వార్డు నెం.6 పరిధిలో రిక్షా కాలనీ, వైభవ్ నగర్, రేవళ్ళపాలెం, బక్కన్న పాలెం, పీఎం పాలెం, లక్ష్మీ వానిపాలెం, అశోక్ నగర్, పీఎం పాలెం- LIC, MIG,R.H. కాలనీ, ఖ1,ఖ2,ఖ3,వీ1 హౌసింగ్ కాలనీ మరియు అమరావతి కాలనీ, వార్డు నెంబర్.7 పరిధిలో చీ+ూ'ం కాలనీ, మిధిలాపురి వుడా కాలనీ పార్ట్ మరియు వార్డు నెంబర్. 8 పరిధిలో షిప్ యార్డ్ లేఅవుట్ తదితర ప్రాంతాలలో త్రాగునీటికి అంతరాయం ఏర్పడు తుందన్నారు. తాగునీటి సరఫరాలో కలిగే అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ తరఫున ఆయన కోరారు. అత్యవసర ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి ఆయా ప్రాంతాలకు నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేపట్టడం జరుగుతుందని, నీటి ట్యాంకర్ ద్వారా నీరు కావలసిన పురప్రజలు మధురవాడ జోన్ నీటి సరఫరా సహాయక ఇంజనీర్లులను సంప్రదించగలరని, వార్డ్ నెంబర్ 6 ఇంచార్జ్ సహాయకి ఇంజనీరు 8297652049, వార్డ్ నెంబర్ 7 ఇంచార్జ్ సహాయకి ఇంజనీరు 9603152887, వార్డ్ నెంబర్ 8 ఇంచార్జ్ సహాయకి ఇంజనీరు 9908477519 లను సంప్రదించాలని మంచినీటి విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు తెలియజేశారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com